సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 4 నవంబరు 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 255

## సిగ్గుందా సునీల్ కుమార్...
# తల ఎక్కడ పెట్టుకుంటావ్?



### సిఐడి తప్పుడు కేసులపై నిప్పులుచెరిగిన చంద్రబాబునాయుడు

- నువ్వు చేసేది ఊడిగం... మేం చేసేది ప్రజాపోరాటం!
- ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేస్తా.. అరెస్టు చేసే దమ్ముందా?
- కళంకిత అధికారులారా... వందరెట్ల మూల్యానికి రెడీకండి
- ఫిర్యాదులో లేని అయ్యన్నపాత్రుడును ఎలా అరెస్టుచేశారు
- 2సెంట్లకే జైల్లో పెడితే...లక్షకోట్లు మింగినోడి సంగతేమిటి?
- జగన్ రెడ్డీ... జనం రాళ్లతో కొడతారు జాగ్రత్త!
- వైసిపి చెంచాలకు సమాధానం చెప్పే దమ్ముందా?
- వారి తాత ఎమ్మెల్యే.. మీ తాతలా కబ్జాకోరు కాదు

4






## సత్యమేవ జయతే
## న్యాయం గెలిచింది.. న్యాయమే గెలుస్తుంది!




8

## రాష్ట్రంలో మైనార్టీలతోనే మార్పుకు శ్రీకారం

కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబునాయుడు



6

## మా ఉత్తరాంధ్ర పులికి ప్యాలెస్ పిల్లి భయపడింది!

- టిడిపి యువనేత నారా లోకేష్



9

ఆంధ్రా యూనివర్సిటీలో...

## అక్రమాల అనకొండ

- అవినీతి వటవృక్షంవిసి ప్రసాదరెడ్డి
- యూనివర్సిటీకే తానే రాజు.. తానే మంత్రి!
- ఇష్టులైతే నిబంధనలకు పాతర...
- నచ్చకపోతే వేధింపుల తప్పవురా!

7



విసి ప్రసాదరెడ్డి లీలలు పార్ట్ - 3

# మహాపురుషుడి మైలురాళ్లు



## సంక్రాంతి సూర్యుడు

తెలుగు చిత్ర సీమకు సంక్రాంతి శోభను పరిచయం చేసి
సినిమాకి-సంక్రాంతికి... అవినాభావ సంబంధం నెలకొల్పిన
నటుడు, నిర్మాత, దర్శకుడు ఎన్.టి.ఆర్.
ఆయన నట జీవితంలో 4 సంవత్సరాలు తప్ప ప్రతి సంక్రాంతి పండుగకు
సినిమా విడుదల చేసి విజయాలు సాధించారు.
నటుడిగా మొత్తం 32 సంక్రాంతి సినిమాలు విడుదల చేయగా
27 సినిమాలు అఖండ విజయాలు సాధించాయి.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

## తాడేపల్లిగూడెంలో ఎన్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని
రూ.416 కోట్లతో 178 ఎకరాల్లో
2015లో నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




పేదలకు పట్టెడన్నం
పెట్టగలిగిన నాడే దేశానికి
నిజమైన స్వాతంత్ర్యం
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి ?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : ఇమామ్‌లకు రూ.10 వేలు
120
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
టీడీపీ ఇచ్చిన రూ.5 వేలు
తప్ప ఒక్క రూపాయి
అదనంగా ఇవ్వలేదు.
అదికూడా 6 నెలలకోసారి
చెల్లింపు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# సిగ్గుందా సునీల్ కుమార్... తల ఎక్కడ పెట్టుకుంటావ్?

- నువ్వు చేసేది ఊడిగం... మేం చేసేది ప్రజాపోరాటం!
- ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేస్తా.. అరెస్టు చేసే దమ్ముందా?
- కళంకిత అధికారులారా... వందరెట్ల మూల్యానికి రెడీకండి
- ఫిర్యాదులో లేని అయ్యన్నపాత్రుడును ఎలా అరెస్టుచేశారు?
- 2సెంట్లకే జైల్లో పెడితే... లక్షకోట్లు మింగినోడి సంగతేమిటి?
- జగన్ రెడ్డీ... జనం రాళ్లతో కొడతారు జాగ్రత్త!
- వైసిపి చెంచాలకు సమాధానం చెప్పే దమ్ముందా?
- వారి తాత ఎమ్మెల్యే... మీ తాతలా కబ్జాకోరు కాదు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్రంలోజరిగే అరాచకపాలనకు పరాకాష్ట మాజీ మంత్రి అయ్యన్న అరెస్టు... బలమైన సమస్య వచ్చినపుడు డైవర్ట్ చేయడానికి ప్రతిపక్షనేతలపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయించడం ఈ ప్రభుత్వం మొదటినుంచి ఫాలో అవుతున్న ఒక టెక్నిక్... దానినే ఇప్పుడు జగన్‌రెడ్డి మరోమారు ప్రయోగించారని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు నిప్పులు చెరిగారు. టిడిపి సీనియర్ అయ్యన్నపాత్రుడును అర్ధరాత్రి ఆయన ఇంటి తలుపులుగొట్టి అత్యంత అమానీయంగా అరెస్టు చేయడంపై అధినేత ఆగ్రహోద్రుడయ్యారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి తొత్తులు మారిన సునీల్‌కుమార్ వంటి కొందరు కళంకిత అధికారులను వదిలిపెట్టబోమని, ఒకటికి వందరెట్లు మూల్యం చెల్లించడానికి అటువంటి వారు సిద్ధంగా ఉండాలని తీవ్రస్వరంతో హెచ్చరించారు. మల్లిఖార్జునరావు అనే ఇరిగేషన్ అధికారి ఇచ్చిన ఫిర్యాదులో అసలు అయ్యన్న పేరే లేకపోగా, ఆయనను ఏవిధంగా అరెస్టు చేస్తారని నిలదీశారు. ఒకవేళ ఫిర్యాదు చేసినా ఎవరినిపడితే వారిని అరెస్టు చేస్తారా? ఈ ముఖ్యమంత్రిపై నేను కంప్లెయింట్ ఇస్తా... అరెస్టు చేసే దమ్ము సిఐడి అధికారులకు ఉందా అని సవాల్ విసిరారు వివేకా హత్య కేసులో సిఎం సోదరి షర్మిళ సిబిఐ అధికారుల ఎదుట ఇచ్చిన వాంగ్మూలం బహిర్గతం కావడంతో దిక్కుతోచని ముఖ్యమంత్రి తనకు అచ్చొచ్చిన డైవర్షన్ పాలిటిక్స్‌ను మరోమారు ప్రయోగించారని తెలిపారు. వివేకా హత్యతోపాటు విశాఖపట్నంలో భూకబ్జాలు, సెటిల్మెంట్లు,ఆస్తుల దురాక్రమణపై రాజీలేని పోరాటం చేస్తున్న అయ్యన్నపాత్రుడు లాంటి సీనియర్ నాయకుల గొంతునొక్కడమే సిఎం జగన్ అజెండా..ఇందుకు ఆయన కళంకిత అధికారులను పావుగా ఉపయోగించుకుంటున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేపు అధికారంలోకి వచ్చాక ఇదే పోలీసు అధికారులతో మీకు బుద్ధిచెబుతామని చంద్రబాబునాయుడు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో అధినేత ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## అయ్యన్న మీమాదిరి బాబాయ్‌ని లేపేశాడా?

తెల్లవారు జామున 3గంటలకు అయ్యన్నపాత్రుడు ఇంట్లోకి సిఐడి అధికారులు దొంగల్లా గోడలు దూకి అరెస్టు చేశారు. ఆయనేమైనా మీ మాదిరి బాబాయ్ ని హత్య చేశాడా? భూకబ్జాలు, తప్పుడుపనులు చేశారా? ఎందుకు టెర్రరిస్టు మాదిరిగా ఆయనను అరెస్టు చేయాల్సి వచ్చింది. అయ్యన్నపాత్రుడు భార్య చాలా స్పష్టంగా చెప్పారు. ఆమె చెప్పిన వివరాల ప్రకారం దొంగలమాదిరి అర్ధరాత్రి సిఐడి అధికారులు ఇంట్లోకి చొరబడ్డారు.కొందరు తాగిన మైకంలో ఉన్నారు. మేం ఎన్నిచెప్పినా పట్టించుకునే పరిస్థితుల్లో లేరు.గేట్లు పగలగొట్టి అరాచకాన్ని సృష్టించారు. వారి అబ్బాయి రాజేష్‌ను కొట్టుకుంటూ తీసుకెళ్లారు.ఈ గొడవంతావిని పై అంతస్తులో ఉన్న అయ్యన్న కిందకు దిగివచ్చారు. ఆయనను కనీసం చెప్పులుకూడా వేసుకోనీయకుండా లాక్కెళ్లి వ్యాన్‌లోకి నెట్టి రాక్షసుల్లా ప్రవర్తించారు. సిఐడి అధికారులారా మీకు సిగ్గుందా... దమ్ముంటే బాబాయ్‌ని చంపిన వారిని అరెస్టు చేయండి.

## వందల ఎకరాలు దానం చేసిన కుటుంబం!

అయ్యన్నపాత్రుడు కుటుంబానికి వందల ఎకరాలు దానం చేసిన చరిత్ర ఉంది. ఇందుకు కృతజ్ఞతగా ఒక ఊరికి అయ్యన్నపాలెం అని పేరుకూడా పెట్టారు.వారి తాత ఎమ్మెల్యే. అయ్యన్నపాత్రుడు 40ఏళ్లుగా టిడిపిలో అగ్రనేత. 2 సెంట్లు పర్మిషన్ లేకుండా బిల్డింగ్ కట్టారన్ననేరంపై ఆయనను అత్యంత అమానవీయంగా అరెస్టు చేశారు. వేలఎకరాలు భూకబ్జాలు చేసిన చరిత్ర మీది. అలా చేయాల్సి వస్తే మిమ్మల్ని ఎన్నేళ్లు జైల్లో పెట్టాలి? ఇడుపుల పాయలో వైఎస్ కుటుంబం 650 ఎకరాలు ఆక్రమిస్తే నేను ఏరియల్ సర్వే చేయించి అసెంబ్లీలో నిలదీశా. తప్పించుకోలేక నాటి సిఎం రాజశేఖర్ రెడ్డి మా నాన్నకు చట్టం తెలియక అలా చేశారు. ఇప్పుడు నాకు చట్టం గుర్తు వచ్చిందని నంగనాచి మాటలు చెప్పారు. అవన్నీ నిషేధిత జాబితాలో ఉన్న అసైన్ మెంట్ భూములు. పేదలకు ఇచ్చిన ఆ భూములను కబ్జాచేసిన నేరానికిగాను వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. తాను ఈ అంశాన్ని లేవనెత్తాక కంగారుగా అసెంబ్లీకి వచ్చి ఆ భూములను సరెండర్ చేస్తున్నానని చెప్పి మూడునెలలు టైం తీసుకుని చట్టసవరణచేసి శిక్షనుంచి నాటి సిఎం వైఎస్ తప్పించుకున్నారు.

## మీ ఆక్రమణల సంగతేంటి జగన్ రెడ్డీ?

రెండుసెంట్ల సొంత భూమిలో పర్మిషన్ లేకుండా కట్టారని అయ్యన్నను అత్యంత దారుణమైన పద్ధతిలో సిఐడి అధికారులు అరెస్టు చేశారు. అలాచేయాల్సి వస్తే మీ ఆక్రమణల సంగతేమిటి? హైదరాబాద్ లో ఆక్రమించిన స్థలంలో వైఎస్ ఇల్లు కట్టారు. ఈ కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. నా హయాంలో డబ్బు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోమని చెప్పా. డబ్బు కట్టకుండా జాప్యంచేసి అధికారంలోకి వచ్చాక ఆ భూమికి పట్టా చేసుకున్నారు. జగన్ రెడ్డి తాత రాజారెడ్డి మంగంపేట బెరైటీస్ గనుల్లో ఇల్లీగల్ గా పెద్దఎత్తున తవ్వకాలు చేశారు.వాటిపై నటరాజన్ కమిషన్, హౌస్ కమిటీ వేస్తే అక్రమాలను ధృవీకరించారు. అది వేల కోట్ల ఆస్తి.అయ్యన్నపై లేని ఆరోపణలు చేస్తున్న వైసిపి చెంచాలకు దీనిపై సమాధానం చెప్పే దమ్ముందా?

## రుషికొండలో అక్రమాల సంగతేమిటి?

రుషికొండపై అటవీ, పర్యావరణ చట్టాల ఉల్లంఘనలపై హైకోర్టు కూడా స్పందించింది. దీనిపై మా వారు నిరసన తెలియజేయడానికి వెళ్తే అక్కడ అరెస్టు చేశారు. అదే కోర్టులో నాడు ఏమీ జరగలేదని చెప్పిన ప్రభుత్వం... నేడు పాతకట్టడాలే మూడెకరా లు అదనంగా తవ్వారని చెప్పారు. ప్రతివాది ఇంకా పెద్ద మొత్తంలో అక్రమ తవ్వకాలు చేశారని కోర్టు దృష్టికి తెచ్చారు. కేంద్ర అటవీశాఖ, పర్యావరణ అధికారుల బృందం విచారణ నిర్వహించాల్సిందిగా కోర్టు ఆదేశించింది. ఈ ప్రభుత్వం ఎక్కడ తలపెట్టుకుంటుంది? దేనికైనా ప్రభుత్వంలో ఒక పద్ధతి, ప్రొసీజర్ ఉంటుంది. ఇదొక ఫేక్ ప్రభుత్వంగా తయారైంది. రుషికొండలో డాక్యుమెంట్ ఫోర్జరీ చేశారు. కడపలో సిఎం మేనమామ వక్ఫ్ బోర్డు ప్రాపర్టీని ఆక్రమించి బుగ్గవంకపై థియేటర్ కట్టాడు. నేను ఫిర్యాదుచేస్తా... అరెస్టు చేసే దమ్ము సిఐడికి ఉందా? నీ ఇష్టప్రకారం చేస్తే భయపడిపోతామని అనుకుంటున్నారా?

## కళంకిత అధికారులు తప్పించుకోలేరు!

టిడిపి నేతలు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరికీ వార్నింగ్ ఇస్తున్నా. అర్ధరాత్రి రౌడీలమాదిరి ఇళ్లపైకి వస్తున్నారు. దీనికి తగినవిధంగా చట్టపరంగా చర్య తీసుకునేవరకు వదిలిపెట్టను. కొందరు రిటైరైన వారిని తీసుకుని అరాచకాలు చేస్తున్నారు. అధికార పార్టీ కి తొత్తులుగా మారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్ కళంకిత అధికారులు చర్యలనుంచి తప్పించుకోలేరు.మమ్మల్ని శారీరంగా బాధపెట్టాలనుకుంటే మీరు వందరెట్లు అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సిఐడి చీఫ్ సునీల్‌కుమార్...

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# సిగ్గుందా సునీల్ కుమార్... తల ఎక్కడ పెట్టుకుంటావ్?



నువ్వు ఊడిగం చేయొచ్చు. మేం ప్రజలకోసం పోరాడున్నాం.ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నా.

## ఫిర్యాదులో పేరు లేకుండా ఎలా అరెస్టుచేస్తారు?

ఇరిగేషన్ అధికారి మల్లిఖార్జునరావు 0.26 సెంట్ల భూమిని అక్రమించిన విషయంలో తాము ఎన్ ఓసీ ఇచ్చానని ఫోర్జరీ సర్టిఫికెట్‌ను కోర్టుకు సమర్పించాంటూ నెలతర్వాత నేరుగా సిఐడి అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఎవడు మల్లిఖార్జునరావు? ఒకవేళ ఫోర్జరీ అయితే నెలరోజులు ఆయన ఏం చేస్తున్నారు? అసలు ఫిర్యాదులో ఏముంది? చింతకాయల విజయ్, రాజేష్‌లు నర్సీపట్నం శివపురం స్ట్రీట్‌లోని సర్వే నెం. 277/2, 277/3 0.26సెంట్ల ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించి ఇల్లుకట్టారట. విజయ్, రాజేష్ పేరుతో కంప్లెయింట్ ఇస్తే అయ్యన్నను అరెస్టు చేయడమేమిటి... సమాధానంచెప్పండి. కంప్లెయింట్‌లో పేరేలేని అయ్యన్నపాత్రుడు ఏవిధంగా ఏ1కింద వస్తారని నేను ప్రశ్నిస్తున్నా. ముఖ్యమంత్రి జగన్‌పై 41వేల కోట్లు మింగేసినట్లు సిబిఐ, ఈడి చార్జిషీట్లు వేశాయి. వీటిపై ఏం సమాధానం చెబుతారు? ఈ మాదిరి అయితే రేపు మేం అధికారంలోకి వచ్చాక మీ అందరిపై రేపు పెట్టలేమా? ఇటువంటి నిబంధనలే మంత్రులు, ఎమ్మెల్యేలకు వర్తించదా? అయ్యన్నను అరెస్టుచేసి పైశాచికానందంకోసం పోలీస్‌స్టేషన్‌లో టార్చర్ చేస్తారా? మీరు అరాచకం చేస్తే భయపడి సరెండర్ అయిపోవాలా?

## 40వేలకోట్ల భూములు కొట్టేయలేదా?

విశాఖలో రూ.40వేల కోట్ల ఆస్తులు కొట్టేసి... వాటిని కప్పిపుచ్చుకునేందుకు నలుగురు మాజీ మంత్రులను అరెస్టు చేయిస్తారా? ప్రశ్నించిన అయ్యన్నపాత్రుడిపైగా రేప్ కేసు పెడతారా? వారి పూర్వీకులు మున్సిపల్ చైర్మన్‌గా పనిచేస్తే ఫోటో ఎందుకు తీశారనిత అడిగితే రేప్ కేసు పెట్టిస్తారా.. సిగ్గనిపించడం లేదా? రేపు అదే ఆఫీసర్లతో మీ కథ చెబుతా..సిద్ధంగా ఉండండి. అయ్యన్న కుటుంబంపై 12 అక్రమ కేసులు పెట్టారు. 43ఏళ్లుగా తమవారిపై కేసులు లేవని అయ్యన్న భార్య పద్మావతి చెప్పింది. రాష్ట్రంలో కొందరు కళంకిత అధికారులను అడ్డుపెట్టుకొని స్టేట్ స్పాన్సర్డ్ టెర్రిరిజానికి పాల్పడుతున్నారు. రెండు సెంట్లకు కేసు పెట్టిన సిఐడి అధికారుల చరిత్ర చెప్ప మంటారా? ఆ సిఐడి పోలీసులకు పద్మశ్రీ అవార్డులుఇవ్వాలి. పబ్లిక్ వారిని ఛీ కొడుతున్నారు. సమాజం అసహ్యించుకుంటోంది. ఇలాంటివి రాష్ట్రంలో కొన్నివేల కేసులు ఉన్నాయి. మీకు అయ్యన్నపాత్రుడే దొరికారా? సిబిఐకి వ్యతిరేకంగా సిఐని మార్చినవారు అధికారిని బెదిరించలేరా? నువ్వు తప్పుడు పనులు చేయడానికే సిఎంగా ఉన్నావా? నీచరిత్రే క్రిమినల్ చరిత్ర. ఎవడికి చెబుతారు కాకమ్మ కథలు? అయ్యన్న అకౌంట్ కు మీ మాదిరిగా సూట్ కేసు కంపెనీల ఎకౌంట్లనుంచి డబ్బులు రాలేదే? నేను మీలా చేస్తే మీ వంటివారిని లక్షల మందిని అరెస్టు చేయవచ్చు. ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం ఉంది. ఉల్లంఘించిన ప్రతివారు శిక్షార్హులే. వైసిపి అధికారంలోకి వచ్చాక 24మందిని బిసి నేతలు, కార్యకర్తలను హతమార్చారు. ఏం చర్యలు తీసుకు న్నారు?

## బాబాయ్ హంతకులను కాపాడున్నదెవరు?

బాబాయ్ హంతకులకు శిక్షపడకుండా అడ్డుకుంటు ఓన్నదెవరో సమాధానం చెప్పు? వివేకా హత్యసమయంలో పులివెందులలో విధుల్లో ఉన్న సిఐ శంకరయ్య సిబిఐ అధికారుల వద్ద వాంగ్మూలం ఇచ్చిన తర్వాత, ఆయనను బెదిరించి జడ్జి ఎదుట 164 స్టేట్‌మెంట్ ఇవ్వకుండా అడ్డుపడింది ఎవరు? అందుకుగాను తర్వాత ప్రమోషన్ ఇచ్చింది ఎవరు? ఈ విషయాన్ని సిబిఐ అఫిడవిడట్ లో స్పష్టంగా చెప్పింది. వివేకా హత్య కేసులో మరో నిందితుడు ఉదయ్ రెడ్డి ఏకంగా సిబిఐ అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి రాంసింగ్ పైనే కంప్లెయింట్ చేశారు. ఇవన్నీ సుప్రీం కోర్టు విన్నతర్వాత వేరే రాష్ట్రానికి కేసును బదిలీచేసే పరిస్థితికి వచ్చారు. కడప ఎంపి సీటు వివాదమే వివేకా హత్యకు దారితీసిందని, అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఎంపి సీటు విషయంలో బాబాయ్ ను చంపించారని వాంగ్మూలంలో సష్టంగా చెప్పింది. భారతిరెడ్డి మేనమామ భాస్కర్ రెడ్డి, ఆయన కొడుకు అవినాష్ రెడ్డి. ఇలా చెప్పింది ఎవరో కాదు.. నీ రక్తం పంచుకుని పుట్టిన చెల్లెలు. మళ్లీ గత నెల 21వ తేదీ సిబిఐ ఎదుట మరోమారు ఆమె వాస్తవాలు చెప్పింది. తనకు టిక్కెట్ ఇవ్వకపోతే, షర్మిళకు, విజయలక్ష్మికి మాత్రమే ఇవ్వాలని వివేకా కోరారని, వివేకా హత్య తమ కుటుంబంలో జరిగిన ఘోరం, సునీతకు న్యాయం జరగాలి, నిందితులకు శిక్షపడాలని షర్మిళ కోరారు. నిందితులుఎవరూ తప్పించుకోవడానికి వీల్లేదని ఆమె చెప్పారు. దీనికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు?

## పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవ్!

వైసిపినాయకులకు చెబుతున్నా.. పరిస్థితులు ఎప్పుడు ఒకేలాఉండవు. మీరుచేసిన పాపాలు శాపంగా మారతాయి. ఈరోజు మీరు తాత్కాలిక ఆనందం ఉండొచ్చు. ఆరోజు జగన్ నమ్మి చాలామంది పారిశ్రామికవేత్తలు జీవితాన్ని నాశనం చేసుకున్నారు. తప్పుడు పనులు చేసిన కళంకిత అధికారులందరికీ వార్నింగ్ ఇస్తున్నా. అన్నీ రికార్డుల్లో ఉంటాయి. డిఐజి సునీల్ నాయక్ ఫిర్యాదులో పేరులేని అయ్యన్నను ఎ1గా పెట్టారు. నువ్వో పెద్ద ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్. ప్రాథమిక విచారణ తర్వాత అరెస్టు చేశాం. చట్టప్రకారమే చేశామని చెబుతున్న సునీల్ నాయక్ ను అడుగుతున్నా. సమాధానం చెప్పు డిఐజీ...ఫిర్యాదులో అయ్యన్న పేరు ఉందా? విచారణ చేసేటపుడు మీ మైండ్ అప్లయ్ చేయండి. జగన్ లాంటి వారు చెప్పింది చేస్తే ఇలాంటి వారికి శిక్షతప్పదు.

## ఈసారి జగన్ పోయేది జైలుకే!

ఒక్కసారని జనం అవకాశమిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి 175 గెలుస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఈసారి జగన్ పోయేది జైలుకు, ఆ పార్టీ పోయేది బంగాళా ఖాతంలోకి అని హెచ్చరిస్తున్నా. జగన్ రెడ్డీ పగటికలలు కనొద్దు. 2024లో జరిగినా, అంతకుముందే ఎన్నికలు జరిగినా మీరు పోయేది జైలుకే. జగన్ రెడ్డి ప్రభుత్వం చేసే అరాచకాలను ప్రశ్నిస్తున్నారని పవన్ కళ్యాణ్ పై రెక్కీ చేస్తారా? ప్రశ్నించిన వారందరినీ చంపేస్తారా?

## అధికారులరా... ఆత్మసాక్షిని అడగండి!

నేను 14ఏళ్లు సిఎంగా చేశా. మళ్లీ చేస్తా. పోలీసులు నాకు నేర్పిస్తారా? ఇదే పోలీసులతో ఉగ్రవాదులను, మతవిశ్వాసాలను రెచ్చగొట్టేవరిని అదుపుచేశా. మీ ఆత్మను అడగండి, మీ ఇంట్లో అడగండి. మీరు చేసేది తప్పో, ఒప్పో. మీకు గుణపాఠం చెప్పే రోజు వస్తుంది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేవారు కూడా శిక్షార్హులే.అయ్యన్నపాత్రుడిలాగే మిమ్మల్ని కూడా ట్రీట్ చేయొచ్చు. స్పిరిట్ ఆఫ్ క్రైమ్ ఇంపార్టెంట్, ఉన్మాదులు చెప్పినట్లల్లా చేస్తారా? రఘురామను తీసుకెళ్లి కొట్టారు కదా? మానాయకుడు దారపునేని నరేంద్రను కొట్టారు కదా, ఎవరిచ్చారు మీకు అధికా రం? బయటచెబితే భార్య, పిల్లలు బతకరని బెదిరి స్తారా? తమాషా అనుకుంటున్నారా? ఇప్పుడున్న పాల కులు తాత్కాలికం, చట్టం శాశ్వతం. ఖాకీ బట్టలు శాశ్వతం.రేపు వారు జైలుకెళ్లాల్సి వస్తే మిమ్మల్నికూడా వెంట తీసుకెళ్తారు. మా నాయకులు, కార్యకర్తలను వేధించిన అన్నింటిలోనూ ప్రైవేటు కేసులు ఫైల్ చేస్తున్నాం. ఎవరినీ వదలిపెట్టం.

## టిడిపి అంటే జగన్ రెడ్డికి వణుకు

తెలుగుదేశం అంటే జగన్ రెడ్డికి వణుకు. మా వాళ్లను అరెస్టు చేసి పైశాచికానందం పొందు్ున్నారు. మేం భయపడతామని కలలు కంటున్నారు. మీరు చేసే ప్రతి అరెస్టు లక్షలాది ఓటర్లను ప్రభావితం చేస్తుంది. మిమ్మల్ని జనం అసహ్యించుకుంటున్నారు. ప్రతిఒక్కరూ రాయితీసుకొని మిమ్మల్ని కొట్టేరోజు దగ్గర్లోనే ఉంది. అరెస్టులు, భౌతిక దాడులతో మానసిక భయాందోళనలకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం అరాచకంపై త్వరలో ప్రత్యేక కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లతాం. ఇంట్లో కూర్చుని డబ్బా కొట్టుకోవడం కాదు. ఈరోజు బయటకు వెళ్లాలంటే పరదాలు కట్టుకునే పరిస్థితి మీది. నీ బటన్ నొక్కుడు ఏం పనిచేస్తోంది? కాకినాడనుంచి నిన్న సిఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఒక మహిళ తన కూతురుకి ఆరోగ్యం బాగోలేకపోతే ఆసుపత్రికి వెళ్తే ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయలేదు. ఇల్లు అమ్మాలంటే మీ మంత్రి గన్ మ్యాన్ కబ్జా చేశారని ఆవేదన చెందింది. సిఎంకి చెప్పుకోవడానికి వచ్చి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో అరాచకం ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోండి. ఒక సిఎంగా ఉండటానికి మీకు అర్హత ఉందా? మానవత్వంలేని ముఖ్యమంత్రి రాజ్యమేలుతున్నారు. అనంతపురం జిల్లాలో కరెంటు తీగలు తగిలి ఆరుగురు చనిపోయారు. రాష్ట్రంలో అరాచక , రివర్స్ పాలన జరుగుతోంది. పేపర్ వారిని కూడా రాయనీయకుండా బెదిరిస్తున్నారు. ఈ అరాచకపాలన ఎంతో కాలం కొనసాగదు.

# రాష్ట్రంలో మైనార్టీలతోనే మార్పుకు శ్రీకారం

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా జగన్ ఇంటికి, ఆ తర్వాత జైలుకే! ● మైనార్టీలను వేధిస్తున్న వైసిపి నరహంతక ప్రభుత్వం

## ముస్లిం మైనారిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబునాయుడు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్రంలో మైనారిటీలతోనే మార్పు మొదలైంది. ఇక్కడ నిర్వహిస్తున్న ముస్లిం మైనారిటీల సమావేశం ద్వారా ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపికి అవే చివరి ఎన్నికలు. జగన్ ఇంటికి, ఆ తర్వాత జైలుకు వెళ్లడం ఖాయం. వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీలకు ఒక్క పని చేశారా అని ప్రశ్నించారు. దేశంలో మొదటి సారి మైనారిటీలకు కార్పొరేషన్ పెట్టింది టిడిపి. ఉర్దూను రెండో అధికారిక భాష చేసింది టిడిపి. దీనిపై జగన్ కు, వైసిపి నేతలకు డౌట్ ఉంటే గూగుల్ ను అడిగితే చెబుతుంది. హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటీ పెట్టించిన ఘనత తెలుగు దేశం పార్టీది. హజ్ హౌస్ కట్టి, హైదరాబాద్ నుంచి నేరుగా ఫ్లైట్స్ పెట్టింది టిడిపి ప్రభుత్వమని అన్నారు. ముస్లిం మైనారిటీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...

### దోచుకోవడం, దాచుకోవడమే సిఎంకు తెలుసు

దోచుకోవడం...దాచుకోవడం తప్ప ఈ సిఎం మరేమీ చెయ్యరు. అసెంబ్లీ ఎదురుగానే నాడు హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టాం. మైనారిటీలపై టిడిపికి ఎప్పుడూ ప్రత్యేకమైన ప్రేమ ఉంది. రాష్ట్ర విభజన తరువాత కర్నూలులో మళ్లీ ఉర్దూ యూనివర్సిటీ పెట్టాం. విజయవాడలో, కడపలో హజ్ హౌస్ లు కట్టాం. ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇచ్చాం. దుల్హన్ పథకం మనమే తెచ్చాం.....ఇప్పుడు ఇస్తున్నాడా ఈ ముఖ్యమంత్రి? దుల్హన్ పథకానికి ఆంక్షలు పెట్టాడు...10తరగతి చదవాలి, కారు ఉండకూడదు, 300 యూనిట్ల కరెంటు వాడకూడదు అని ఆంక్షలు పెట్టారు. పథకం ఇవ్వను అంటున్నాడు. పక్క జిల్లా వారిని పెళ్లి చేసుకున్నా పథకం వర్తించదు అని ఆంక్షలు పెట్టింది ఈ ప్రభుత్వం. నాడు రూ.163 కోట్లతో 32,722 మంది మైనార్టీ వధువులకు దుల్హన్ సాయం.జగన్ రెడ్డి మైనార్టీ వివాహాలకు రూ.లక్ష ఇస్తానని ఉత్తుత్తి హామీ ఇచ్చాడు. విదేశీ విద్యోన్నతి పథకంలో 527 మైనార్టీ విద్యార్థులను విదేశాలకు పంపాము. ముస్లిం యువతకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మూడు లక్షల రుణం ఇచ్చాం.అందులో లక్ష సబ్సిడీ ఇచ్చి యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఇచ్చాము. ఏటా 10 వేల మంది ముస్లింలు రుణాలు పొంది వ్యాపారాలు పెట్టుకున్నారు. నాడు 316 దర్గాలు, 1,365 మసీదులు, 43 ఖబరస్థాన్లు, 66 ఈద్గాలు, 164 ముస్లిం ప్రార్థనా మందిరాలకు



మరమ్మతులు, నిధులు ఖర్చు చేశాం. భారత దేశ చరిత్రలో ముస్లిం పెద్దలకు ఆర్థిక సాయం చేసిన ఏకైక ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం. ఇమామ్ లకు, మౌజన్ లకు అండగా నిలిచింది టిడిపి ప్రభుత్వం.

### ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు రక్షణలేదు!

టిడిపి ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాం. ఎవరైనా వక్ఫ్ బోర్డు ఆస్తులు వైపు చూస్తే తాట తీస్తాం అని నాడు హెచ్చరించాం. అయితే ఇప్పుడు వేల కోట్ల వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.మనం ఏమారితే...సొంత ఆస్తులు కూడా ఇలాగే కొట్టేస్తారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ప్రాణాలు తీశారు. రైల్వే ట్రాక్ పై భార్యా బిడ్డలను కట్టేసి కుటుంబం మొత్తం ప్రాణాలు తీసుకుంది. ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు రక్షణ లేదు, ఆస్తులకు రక్షణ లేదు. బలహీన వర్గాల నాయకుడు అయ్యన్నను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. వివేకా హత్య కేసు పరిణామాలను పక్కదారి పట్టించేందుకే అయ్యన్నను అరెస్టు చేశారు.రంజాన్ తోఫా, ?దుకాన్ మకాన్,?విదేశీ విద్యాధరణ పథకం, ??దుల్హన్ పథకం, ?మైనార్టీ కార్పొరేషన్ నిధులు రద్దు చేశారు. సాక్షి పత్రికకు ఏడాదికి 500 కోట్లు ఇస్తారు...దుల్హన్ పథకానికి మాత్రం నిధులు లేవు అంటారు. సాక్షి గుమస్తాలకు ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తారు... ముస్లిం లకు మాత్రం సాయం చెయ్యరు. షరీఫ్ మండలి చైర్మన్‌గా ఉండి నిజాయితీగా పని చేశారు. ప్రాణం పోయినా తప్పు చెయ్యను అని చెప్పారు. ఎంతో నిజాయితీ పరుడు అయిన షరీఫ్ ను ముస్లింలకే పుట్టావా అని మండలిలో అడుగుతారా ? మాజీ మంత్రి ఫరూక్ కాలిగోటికి సరిపోని వాళ్లు సైతం అయనను విమర్శిస్తున్నారు. ముస్లిం సంక్షేమ ం, అభివృద్ధిపై చర్చ జరగాలి. ముస్లిం వర్గా నికి పెద్దగా ఆస్తులు ఉండవు. కష్టపడి పనిచేసి జీవితాలు సాగిస్తారు.

### జగన్ ప్రభుత్వ ఉత్తుత్తి నొక్కుడు

పేదరికంలో ఉండే ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పనిచెయ్యాలి. జగన్ ప్రజలకు నొక్కేది ఉత్తుత్తి బటన్....బట్ ఇన్ ద్వారా మద్యం, ఇసుక డబ్బు జగన్ కు చేరుతుంది. మద్యం డబ్బు ఎటుపోతుంది... జగన్ బ్రాండ్ల ద్వారా దోచేస్తున్నారు. రాష్ట్రంలో కబ్జాలు, కుంభకోణాలు, బెదిరింపులు, అవినీతి బాగా పెరిగింది. నా పోరాటం నాకోసం కాదు... మీ కోసం. రాష్ట్రంలో వ్యవస్థలు అన్నీ దెబ్బ తిన్నాయి. అనంతపురంలో కరెంట్ ప్రమాదంలో నలుగురు చనిపోయారు.

మహిళ తన ఇంటిని అమ్ముకోకుండా అడ్డుపడిన వారు మంత్రులా నర హంతకులా? రాష్ట్రాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత. అంతా కంకణం కట్టుకుని రాష్ట్రం కోసం పోరాడాలి. వైసిపి కుప్పంలో గెలవడం కాదు... ముం దు పులివెందులలో గెలువండి. బాబాయిని చంపింది నేనే అని చెప్పి పులివెందులలో ఓటు అడుగుతారా? కోడి కత్తి డ్రామా ఏమయ్యింది? పవన్‌కళ్యాణ్ హైద రాబాద్ లో ఉంటే ఆయన ఇంటి వద్ద రెక్కీ చేస్తారా? అందరినీ చంపేస్తావా...బాధపెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్న శాడస్టు సిఎం ఈ రాష్ట్రాన్ని ఏలుతున్నారని చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు.

# ఆంధ్రా యూనివర్సిటీలో అక్రమాల అనకొండ

- అవినీతి వటవృక్షం విసి ప్రసాదరెడ్డి
- యూనివర్సిటీకే తానే రాజు..తానే మంత్రి!
- ఇష్టులైతే నిబంధనలకు పాతర...
- నచ్చకపోతే వేధింపుల తప్పవురా!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం)

ఆంధ్రా యూనివర్సిటీలో ఎ2 విజయసాయిరెడ్డి ఆశీస్సులతో వైస్‌చాన్స్‌లర్ ప్రసాదరెడ్డి సాగిస్తున్న అరాచకపర్వం అంతా ఇంతా కాదు. వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా ఫర్వాలేదని పెద్దలు చెప్పిన సామెతను తు.చ తప్పకుండా అమలుచేస్తున్నారు విసి ప్రసాదరెడ్డి. యూనివర్సిటీ తన అవినీతి కార్యకలాపాలకు అండగా నిలచే అనుంగు అనుచరులకు నిబంధనల తొక్కసైనా పెద్దపీట వేస్తూ ఉన్నత పదవులు కట్టబెడుతున్నారు. అదేవిధంగా తమ అవినీతి, అడ్డగోలు వ్యవహారాలను ప్రశ్నించే చైతన్యవంతులైన సిబ్బందిని మాత్రం నిత్యవేధింపులతో అధఃపాతాళానికి తొక్కేస్తున్నారు. విసి ప్రసాదరెడ్డి అవినీతి పర్వంలో చివరి అధ్యాయాన్ని మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం. ప్రజలు ఎ2 విజయసాయిరెడ్డి, విసి ప్రసాదరెడ్డి లాంటి అక్రమార్కుల బండారాన్ని బయటపెట్టడమే మా ముఖ్యోద్దేశం.

## అక్రమాల పర్వంలో అన్నింటా తానై!

ఆంధ్రా యూనివర్సిటీలో ప్రసాదరెడ్డి నేనే రాజు, నేనే మంత్రి అన్న చందంగా వ్యవహరిస్తున్న ప్రతాపరెడ్డి ఘన చరిత్ర ఈనాటిది కాదు. తాను చేపట్టే పదవి లేదా గౌరవహోదాలకు తానే సిఫారసు చేసుకొనే సరికొత్త సాంప్రదాయానికి తెరలేపిన గొప్ప అధ్యాపకుడాయన. ఆంధ్రా యూనివర్సిటీ రెక్టార్‌గా గతంలో పనిచేసిన సమయంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక కమిటీకి రెక్టార్ హోదాలు చైర్మన్‌గా వ్యవహరించిన ప్రతాపరెడ్డి తనకు తానుగా ఉత్తమ అధ్యాపకుడి అవార్డు కోసం సిఫార్సు చేసుకొని ప్రొఫెసర్లను ఆశ్చర్యచకితులను చేశారు. ఏపీ యూనివర్సిటీ యాక్ట్ 1991 ప్రకారం ఆరు సంవత్సరాలు రిజిస్ట్రార్ గా పనిచేసిన వ్యక్తి మరెక్కడా రిజిస్ట్రార్ పని చేయకూడదని నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనలను విరుద్ధంగా పదవీ విరమణ చేసిన ప్రసాదరెడ్డి అంతరంగీకుడు ఆచార్య వడ్డాది కృష్ణమోహన్‌ను రీ-ఎంప్లాయిమెంట్ పేరిట మరలా రిజిస్ట్రార్‌గా కొనసాగిస్తున్నారు. ప్రసాదరెడ్డి వ్యక్తిగత ప్రయోజనాల కోసం సీనియారిటీ లిస్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ బిసి ఆచార్యుల అవకాశాలను దెబ్బతీశారు. అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకాకుళంలో ఆరున్నర సంవత్సరాలు రిజిస్ట్రార్‌గా పనిచేయడమేగాక అవినీతి ఆరోపణలున్న వడ్డాది కృష్ణమోహన్‌ను రిజిస్ట్రార్‌గా కొనసాగిస్తున్నారు.

ఎపి సెట్ కన్వీనర్‌గా దాదాపు పది సంవత్సరాలుగా పనిచేస్తూ ఇప్పటికీ కొనసాగుతున్న ఆచార్యుడు కె.శ్రీనివాసరావు సెక్రటరీ హోదా అనుభవిస్తున్నారు. సెక్రటరీ హోదాలో ఉన్న వ్యక్తిని సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించకూడదన్న వర్సిటీ సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి తిరిగి ఆయననే నియమించారు. వేరే వ్యక్తులు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వస్తే యుజిసి, రూసా పథకం కింద మంజూరు చేసిన వందల కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ వ్యవహారం బయటపడుతుందనే ఉద్దేశంతో ఆచార్య శ్రీనివాసరావు పదవీ విరమణ చెందినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఆయనను సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా కొనసాగిస్తున్నారు. ప్రసాదరెడ్డి బినామీ విద్యాసంస్థ వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన వ్యక్తి జేమ్స్ స్టీఫెన్ ను పాలక మండలి సభ్యుడిగా, నిబంధనలకు వ్యతిరేకంగా నియమించారు. తన బినామీ కళాశాల అయిన వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల రాటిఫికేషన్ ఫీజు మాఫీచేసి అక్రమాలకు పాల్పడ్డారు.



## నచ్చనివారిపై కక్షసాధింపు చర్యలు

తమకు నచ్చిన, ఇష్టమైన వ్యక్తులతో అర్హతలతో సంబంధం లేకుండా పెద్దపీట వేసే ప్రసాదరెడ్డి తమకు నచ్చని వ్యక్తులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. పదవీవిరమణ చేసిన ఆచార్యులకు యూజీసీ నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాలు తమ పరిశోధకులకు రీసెర్చి గైడెన్స్ ఇవ్వడానికి అనుమతి ఉంది. ఇందుకు సంబంధించి ఆంధ్ర యూనివర్సిటీ కి సంబంధించిన బీఆర్ ఎస్ గైడ్ లైన్స్ ఉండగా, పదవీ విరమణ చెందిన ఆచార్య కోటి జాన్ పదవీవిరమణ చేసిన వెంటనే ఆయన రూమ్ తాళాలు బద్దలుగొట్టి బయటకునెట్టి అవమానపర్చారు. యూనివర్సిటీలో ఏ ఆచార్యునికి చేయని విధంగా ఒక దళిత ఆచార్యుడిని అవమానించి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు.

## లైంగికవేధింపుల ప్రొఫెసర్‌కు ప్రిన్సిపాల్ పదవి

యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పదవిని నిబంధనలకు విరుద్ధంగా మహిళలను లైంగిక వేధింపులకు గురి చేశారని ఆరోపణలు, కేసులున్న ఆచార్య రాజేంద్ర కర్మాకర్‌కు కట్టబెట్టారు. ఈ పదవి దక్కాల్సిన సీనియర్ ఎస్టీ మహిళా ప్రొఫెసర్‌పై వివక్ష చూపించడంతోపాటు అనేకమంది దళిత, గిరిజన వర్గాలకు సంబంధించినవారిపై వేధింపులకు గురిచేసి దారుణంగా ప్రవర్తించారు.

ఆచార్య రాజేంద్ర కర్మాకర్ పదవీ విరమణ తరువాత సీనియార్టీ ప్రకారం అర్హులైన ఆచా ర్యులకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పదవి ఇవ్వకుండా రెక్టార్ నే ఇన్చార్జిగా కొనసాగిస్తూ సీనియర్ అచార్యుల అవకాశాలను పోగొట్టి నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ఎంతోమంది సీనియర్ ఎస్టీ మహిళ అచార్యులు ఉండగా, ఎస్టీల కోటాలో ప్రొఫెసర్‌గా కూడా కానీ ఒక జూనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళను పాలకమండలి సభ్యురాలుగా నియమించి సీనియర్లకు అన్యాయం చేశారు. యూనివర్సిటీని జేబు సంస్థగా మార్చుకున్న ప్రసాద్ రెడ్డి పాలకమండలిని తమ గుప్పెట్లో పెట్టుకొని వ్యక్తిగత అజెండాతో పనిచేస్తూ యూనివర్సిటీ అభివృద్ధి, ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు.

## గిట్టనివారిపై వేధింపులు

ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగంలో హెచ్‌ఆర్ విభాగానికి సంబంధించిన ఎస్టీ సామాజిక వర్గానికి సంబంధించిన ఆచార్య అరుణ్ కుమార్‌కి నిబంధనల ప్రకారం విభాగాధిపతి ఇవ్వవలసి ఉండగా, అతనిని కాదని ప్రిన్సిపాల్‌ను ఇంచార్జి హెడ్‌గా నియమించారు. అరుణ్‌కుమార్‌ను వివక్షకు గురి చేయడం, ఏకంగా ఒక వ్యక్తి కోసం సదరు డిపార్ట్మెంట్ నే కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో కలిపి వేయడం, ఎంహెచ్‌ఆర్‌ఎం విద్యార్థుల భవిష్యత్తు ఓను ప్రమాదంలోకి నెట్టారు. దళిత ఆచార్యుడు ఆచార్య ప్రేమానందం విషయంలో అండగా నిలిచారనే కక్షతో దళిత స్కాలర్ ఆరేటి ఉమామహేశ్వరరావు పిహెచ్ డి 10 సంవత్సరాలు కాలవ్యవధి ముగిసిందనే సాకుతో అతని పిహెచ్డీని క్యాన్సిల్ చేశారు. అసలు డిపార్ట్ మెంట్ కే రాని, ఎటువంటి ట్రాక్ రికార్డు లేని ఆచార్య నిమ్మ వెంకట్రావు స్కాలర్ స్టేట్ డైరెక్టర్‌కి మాత్రమే పిహెచ్‌డి కొనసాగించారు. తమగురువు విజయసాయిరెడ్డి చెప్పారని నిమ్మ వెంకట్రావుతోపాటు మరో 10మంది 10 సంవత్సరాల కాలవ్యవధి దాటిన వారిని అనుమతించి దళిత రీసెర్చ్ స్కాలర్ విషయంలో మాత్రం నిబంధనల సాకుచూపి క్యాన్సిల్ చేశారు.

## కోర్టు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగింపు

ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన అవకతవకలపై గౌరవ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం W.P.Pill 223/2017 విషయంలో చర్యలను అనుసరించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేసిన G.O.Rt.No. 167 Date.05.10.2017 ప్రకారం అడ్డగోలుగా ఉద్యోగం పొందిన ఆచార్య ఎన్‌ఏడిపాల్ తదితరులను ఉద్యోగం నుండి తొలగించాలని, అప్పుడు అమ్ముకున్న రీసెర్చ్ సీట్లను రద్దుచేయాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఉన్నాయి. అయితే యూనివర్సిటీలో దళితులు చేసే ఉద్యమాలను అణిచి వేయాలంటే అంటే ఇటువంటి వ్యక్తులు అవసరం ఉందని గ్రహించి వ్యక్తిగత స్వార్థం కోసం వారికి ఉన్నత పదవులు ఇచ్చి దళితుల అవకాశాలను దెబ్బతీశారు. ఆచార్య ఎన్‌ఏడి పాల్ పదవీ విరమణ చెందిన తర్వాత కూడా అతనికి పదవులు ఇచ్చి యూనివర్సిటీలోనే ఉంచటం యూనివర్సిటీలో ప్రసాద్ రెడ్డి చేసే దారుణాలకు అడ్డు అదుపు లేదని చెప్పడానికి నిదర్శనం. అర్హతలతో సంబంధం లేకుండా ఆచార్య తోడేటి షారోన్ రాజుని విద్యా విభాగ అధిపతిగా కొనసాగిస్తున్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలతోపాటు దొంగ పి హెచ్ డి తో ఆచార్యునిగా చలామణి అవుతున్న నల్లా సత్యనారాయణను డీన్ గా కొనసాగించడం ఏయూ పరువు ప్రతిష్టలను భ్రష్టుపట్టిస్తున్నారు.

(మిగతా వివరాలు 8వ పేజీలో)

# ఆంధ్రా యూనివర్సిటీలో అవినీతి వటవృక్షం

## క్వార్టర్ల కేటాయింపులో పక్షపాతం

ఆంధ్ర యూనివర్సిటీ క్వార్టర్స్ కేటాయింపు విషయంలో కూడా పక్షపాతం చూపుతున్నారు. తన అనుచరుడు ఆచార్య తోడేటి షారోన్ రాజు సిఫార్సు చేసి తీసుకువచ్చిన నాన్-టీచింగ్ మహిళ ఉద్యోగికి ప్రొఫెసర్ క్వార్టర్స్ ఇచ్చారు. ఆంధ్ర యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగిగా కొనసాగుతూనే సాక్షి దిన పత్రికలో ఉద్యోగిగా కొనసాగుతున్న నరసింహంకు కూడా ప్రొఫెసర్స్ క్వార్టర్స్ లోనే అవకాశం కల్పించారు. వైస్ చాన్సలర్ దగ్గర నాన్ టీచింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి కూడా అత్యంత హంగులతో ప్రొఫెసర్ క్వార్టర్స్ కేటాయించి 40 లక్షల రూపాయలతో అధునాతన సౌకర్యాలు కల్పించారు. ఈ క్వార్టరకు మినిమం రెంట్ మాత్రమే వసూలు చేస్తున్నారు. యూనివర్సిటీలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ఆచార్య జాన్ భార్యకు పాడుబడిన ప్రొఫెసర్ క్వార్టర్ కేటాయించారు. ఆచార్య జాన్ పదవీ విరమణ చేసిన తరువాత పెన్షన్ సెటిల్ కాకపోతే నిబంధనల ప్రకారం మినిమమ్ రెంట్ వసూలు చేయవలసి ఉండగా, అతనిపై కక్షసాధింపుతో నెలకు 70వేలు రెంటు పే చేయాలనడం దళితులపై విసి వేధింపులకు నిదర్శనం.

## ఎస్సీ,ఎస్టీ, బిసిలకు అన్యాయం

ఆంధ్ర యూనివర్సిటీ లో పేద బడుగు ఎస్సీ ఎస్టీ వర్గాల చదువుకునే అనాదిగా కొనసాగిస్తున్న 18 రకాల పి.జి కోర్సులను ప్రాచీన హెూదా కలిగిన యూనివర్సిటీ లో ఎత్తివేసి పేదవిద్యార్థులకు తీరని అన్యాయం చేశారు. ఎంతో మంది రిజర్వుడ్ వర్గాల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసి నిరుద్యోగుల జీవితాలను ప్రశ్నార్థకం చేశారు. విసిని ప్రశ్నించే దళిత పరిశోధకులు సాధించిన నేషనల్ ఫెలోషిప్‌లకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయకుండా వారి భవిష్యత్తును నాశనం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీకి యుజిసి ఇచ్చే రూపా నిధులను దుర్వి నియోగం చేసి ఎస్సీ ఎస్టీ బీసీలకు సంవత్సరానికి 100 పోస్ట్ డాక్టర్ ఫెలోషిప్ లుగా ఇవ్వాల్సిన నెలకు 75వేల రూపాయలు, 400 మంది పరిశోధక విద్యా ర్థులకు డాక్టరల్ ఫెలోషిప్ కింద ఇవ్వాల్సిన నెలకు 50వేల రూపాయలు ఇవ్వకుండా వారి ఆర్థిక ప్రయోజనాలను తీశారు. విసి ప్రసాదరెడ్డి విద్యార్థి వ్యతిరేక, దళిత గిరిజన వ్యతిరేక, బీసీ ఉద్యోగుల వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో విద్యార్థి నాయకులు ఆరేటి మహేష్ , ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి ప్రణవ్ గోపాల్ లపై కిరాయి మూకలను ఉసిగొల్పారు. ఇక ఆలోచించాల్సింది విజ్ఞులు, చైతన్యవంతులైన ఉత్తరాంధ్ర ప్రజలే.




# సత్యమేవ జయతే.. న్యాయమే గెలిచింది... న్యాయమే గెలుస్తుంది!

## సిగ్గులేని సిఐడికి మరోసారి ఎదురుదెబ్బ

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, బిసిల బెబ్బులి, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును ఏవిధంగానైనా జైల్లో పెట్టాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్లాన్ మరోమారు విఫలమైంది. ఎప్పటి మాదిరిగానే ఏపిసిఐడి చీఫ్ సునీల్‌కుమార్ నేతృత్వంలోని సిఐడి పోలీసులు ముఖాలకు మాస్కులు, రుమాళ్లు ధరించి దొంగలమాదిరిగా తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో మఫ్టీలో ఉన్న వందలాది పోలీసులు కరుడుగట్టిన టెర్రరిస్టును చుట్టుముట్టినట్లుగా నర్సీపట్నంలోని అయ్యన్నపాత్రుడు ఇంటికి చేరుకున్నారు. ముందున అయ్యన్నపాత్రుడు కుమారుడు రాజేష్‌ను అదుపులోకి తీసుకొని కొట్టుకుంటూ వెళ్లి గోడ దూకించి మరీ పోలీస్ వ్యాన్ ఎక్కించారు. ఆ తర్వాత 70ఏళ్ల వయసున్న అయ్యన్నపాత్రుడును లుంగీపై ఉండగానే కనీసం చెప్పులు కూడా వేసుకోనీయకుండా సిఐడి అధికారులు అత్యంత అమానవీయంగా నెట్టుకుంటూ పోలీసు జీపులోకి నెట్టారు. తెల్లవారే సరికి అయ్యన్నపాత్రుడు అరెస్టు విషయం రాష్ట్రవ్యాప్తంగా దావనలంలా వ్యాపించింది. ఎక్కడికక్కడ తెలుగుదేశం శ్రేణులు రోడ్డెక్కాయి. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగా 151 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి శ్రేణులు ఆందోళనలు చేపట్టి లక్షలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. అటూఇటూ తిప్పి సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్ లను విశాఖలోని చీఫ్ మెట్రో పొలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరపర్చగా, తప్పుల తడప రిమాండ్‌రిపోర్టు చూసిన జడ్జివారిద్దరికీ రిమాండ్‌ను తిరస్కరించారు. అయ్యన్నపాత్రుడు, రాజేష్‌లకు 41ఏ కింద నోటీసులు ఇవ్వాలని జడ్జి ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తొత్తు సునీల్ కుమార్ ఎత్తుగడ మరోమారు విఫలమైంది. అయ్యన్నపాత్రుడుకు మద్దతుగా నర్సీపట్నంలో షాపులన్నీ స్వచ్ఛందంగా మూసివేసి వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు సంఘీ భావంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అయ్యన్న రిమాండ్‌ను తిరస్కరించిన విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకున్నాయి. విశాఖపట్నం, నర్సీపట్నంలలో బాణా సంచా పేల్చి ఆనందం వ్యక్తంచేశారు. అయ్యన్నపాత్రుడిని రాక్షసుల్లా వేధింపులకు గురిచేసిన వ్యవహారంపై ఉదయం నుంచి తీవ్రంగా కలతచెందిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు విశాఖ కోర్టు తీర్పుతో ఆనందం వ్యక్తంచేస్తూ న్యాయం గెలిచింది, ఎప్పటికీ న్యాయమే గెలుస్తుందంటూ ట్వీట్ చేశారు. విశాఖ కోర్టు తీర్పునకు ముందు అయ్యన్న అక్రమ అరెస్టుపై హైకోర్టులో ఆయన లాయర్లు వేసిన లంచ్ మోహన్ పిటిషన్ విచారణకు వచ్చింది. పిటిషన్ విచారణను శుక్రవారానికి వాయిదా వేసిన ఏపీ హైకోర్టు... కేసు డైరీని సమర్పించాలని సీఐడీని ఆదేశించింది. అయ్యన్నపాత్రుడికి సిఐడి పోలీసులనుంచి విడుదలైన వెంటనే చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి ఆయన పోరాటాన్ని ప్రశంసించారు. ఇకపై కూడా ఉత్తరాంధ్రలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలు, కబ్జాలపై పోరాటం కొనసాగిస్తానని అయ్యన్న పేర్కొన్నారు. సిఐడి పోలీసుల నుంచి విడుదలైన తర్వాత అయ్యన్నపాత్రుడు విలేకరులతో మాట్లాడుతూ... ఉదయం 3 గంటలకు తమ ఇంటి వద్దకు పోలీసులు వచ్చి, గోడలు దూకి ఇంట్లోకి ప్రవేశించారన్నారు. కట్టర్ లతో గేట్లు కోసి అక్రమంగా చొరబడ్డారన్నారు. నోటీసులు ఇవ్వమంటే



దురుసుగా ప్రవర్తించారని, బట్టలు వేసుకుంటుంటే బలవంతంగా అరెస్టు చేసి జీపు ఎక్కించారన్నారు. సీఎంను విమర్శిస్తే తన గొంతునొక్కాలని ప్రయత్నిస్తున్నారని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఇంత దౌర్జన్యం లేదన్నారు. సీఎం ఎన్ని కేసులు బనాయించినా లొంగే ప్రసక్తిలేదని, అధికారపార్టీ అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టంచేశారు. విశాఖ కోర్టులో తీర్పు వెలువడిన వెంటనే మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు మీడియాతో మాట్లాడుతూ...అక్రమ కేసులతో మా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరన్నారు. కావాలంటే చెప్పండి...మేమే జైలు భరోతో స్వచ్ఛందంగా జైలుకు వస్తాం, జగన్ కు తొత్తుగా పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బంది పడేది సీఐడీ అధికారులేనని స్పష్టంచేశారు. ఏది ఏమైనా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో చట్టం, న్యాయం బతికే ఉన్నాయని మరోమారు నిరూపితమైంది. జగన్ రెడ్డి తొత్తులుగా మారిన సిఐడి పోలీసులకు ఇప్పటికైనా భగవంతుడు జ్ఞానోదయం ప్రసాదించాలని చైతన్యరథం కోరుకుంటోంది.

# జగన్‌రెడ్డి నువ్వు సీఎంవా.. రాక్షసుడివా?

- బీసీ నేత అయ్యన్న కుటుంబంపై అంత కక్షెందుకు?
- పోలీసులు గోడలు దూకి, తలుపులు పగలగొట్టి అరెస్టులా?
- టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు?



అమరావతి, నవంబరు 3(చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒక సీఎం లా కాకుండా రాక్షసుడి లా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. మాజీ మంత్రి, బీసీ నేత అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్‌ల అరెస్టులను ఆయన ఒక ప్రకటనలో గురువారం తీవ్రంగా ఖండించారు. గోడలు దూకి, తలుపులు పగల గొట్టి మరీ నర్సీపట్నంలో అయ్యన్న పాత్రుడిని, ఆయన కుమారుడిని అరెస్టు చెయ్యడం తనకు దిగ్భ్రాంతి కలిగించిదన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అయ్యన్న కుటుంబాన్ని ప్రభుత్వం వెంటాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే 10కిపైగా కేసులు పెట్టినట్లు తెలిపారు. నాడు ఇంటి నిర్మాణాలు కూల్చి వేత మొదలు అయ్యన్న కుటుంబ సభ్యులపై అనేక కేసులు పెట్టి వేధిస్తున్నారని వివరించారు.

చింతకాయల విజయ్‌పై కేసు విషయంలో సీఐడీ విధానాలను కోర్టు తప్పు పట్టినా పోలీసులు మారలేదన్నారు. దొంగల్లా పోలీసులు ఇళ్ల మీదపడి అరెస్టులు చేసిన పరిస్థితులు రాష్ట్రంలో ఎప్పుడైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. వైసీపీ సాగిస్తున్న ఉత్తరాంధ్ర దోపిడీపై బీసీ నేతల గళాన్ని అణిచివేసేందుకే అయ్యన్న అరెస్టు అని చంద్రబాబు మండిపడ్డారు. ప్రభుత్వ దోపిడీపై అయ్యన్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే కేసులు, అరెస్టులు సాగిస్తున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన అయ్యన్న పాత్రుడు, రాజేష్‌లను వెంటనే విడుదల చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## అయ్యన్న పాత్రుడు అరెస్ట్ దుర్మార్గం

- పయ్యావుల కేశవ్



బీసీ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు అరెస్ట్ దుర్మార్గమైన చర్యగా ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తుగ్లక్ సీఎం తప్పుల్ని ప్రశ్నించిన టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులే దొంగల్లా అర్ధరాత్రులు టీడీపీ నేతల ఇళ్లల్లో దూరి అరాచకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి అండగా ఉన్నారనే బీసీ నేతలపై జగన్‌రెడ్డి కక్ష సాధింపులకు పాల్పడుతున్నారన్నారు. 1947కి ముందు జైళ్లన్నీ స్వాతంత్ర్య సమర యోధులతో నిండినట్లు వైసీపీ పాలనలో జైళ్లన్నీ టీడీపీ నేతలతో నిండిపోతున్నాయని పేర్కొన్నారు. ఎల్లకాలం జగన్‌రెడ్డి అరాచక పాలన సాగదని హెచ్చరించారు. ప్రజలు తిరగపడితే జగన్‌రెడ్డి పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని హితవుపలి కారు. అయ్యన్నపాత్రుడుని వెంటనే విడుదల చేయాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు.

## ఉత్తరాంధ్ర పులిని చూసి ప్యాలస్ పిల్లికి భయం: లోకేష్



ఉత్తరాంధ్ర పులి అయ్యన్నపాత్రుడుని చూసి ప్యాలస్ పిల్లి భయపడిందని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేశా చేశారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్‌ల అరెస్ట్‌ను ఆయన ఖండించారు. ఉత్తరాంధ్రలో వైసీపీ నాయకుల దోపిడి, భూకబ్జాలు, దౌర్జన్యాలను బయట పెడుతున్నందుకే అయన్నపాత్రుడును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. అర్ధరాత్రి పోలీసులు దొంగల్లా చొరబడి అరెస్టు చేశారని తెలిపారు. తక్షణమే అయ్యన్న పాత్రుడు, రాజేష్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయ్యన్న పాత్రుడు కుటుంబంపై కక్షసాధింపు చర్యలు మాను కోవాలన్నారు. తప్పుడు కేసులతో వేధిస్తున్న వారిని వదిలే ప్రసక్తే లేదని లోకేష్ హెచ్చరించారు. అయ్యన్న పాత్రుడికి టీడీపీ మొత్తం అండగా ఉందని, చెత్త మీద పన్నేసిన చెత్త పాలకుడికి పోయేకాలం దగ్గర పడిందన్నారు.

## రాక్షస పాలనకు రోజులు దగ్గర పడ్డాయ్

- బోండా ఉమామహేశ్వరరావు



జగన్ రెడ్డి రాక్షస పాలనకు రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని అయ్యన్న పాత్రుణ్ణి అరెస్ట్ చేసిన తీరు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీకి నిదర్శనమన్నారు. విశాఖ భూకబ్జాలు, బాబాయ్ వివేకను ఎవరు హత్య చేశారో సీబీఐ ఎదుట జగన్‌రెడ్డి చెల్లెలు షర్మిల కుండబద్దలు కొట్టారని, అటు నుంచి దృష్టి మరల్చేందుకే ఈ అక్రమ అరెస్టులని చెప్పారు. వైసీపీలో సిగ్గులేని బీసీ మంత్రులు ఈ ఘటనపై నోరు విప్పరేంటని ప్రశ్నించారు. పోలీసులే దొంగల్లా గోడలు దూకి అరెస్ట్ చేశారంటే రాజారెడ్డి రాజ్యాంగమైనందునే అది సాధ్యమైందన్నారు. ఏపీ సీఐడీ చీఫ్ అధికార ఉల్లంఘనపై న్యాయ పోరాటం చేసినట్లే అధికారులపైనా చేస్తామని హెచ్చరించారు. వైసీపీలోని బీసీలు, మేధావులంతా అయ్యన్న అరెస్ట్ ను ఖండించాలని కోరారు.

## ఇది బీసీలపై దాడి: అచ్చెన్నాయుడు



ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న అయ్యన్న పాత్రుడి కుటుంబంపై జగన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. తెలుగుదేశంపార్టీ నాయకులు అయ్యన్నపాత్రుడు, రాజేష్‌లను సీఐడీ అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. ఇది బీసీలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. జగన్ హింసా విధానాన్ని ప్రజల పక్షాన ప్రశ్నించడం నేరంగా తెలుగుదేశం పార్టీ నాయకులను వేధిస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక చర్యలపై పోరాడటం ఘోరంగా, ప్రజల హక్కులు పరిరక్షణకు పూనుకోవడం ద్రోహంగా భావించి అక్రమ కేసులు బనాయించి గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. జగన్ మార్క్ దురాగతాలు, దుర న్యాయాలు పాసిస్టు పాలనకు నిదర్శనమని అచ్చెన్నాయుడు విమర్శించారు.

## బీసీలంటే జగన్‌కు ఎందుకు అంత కక్ష: మద్దిపాటి



బీసీలంటే జగన్ రెడ్డికి ఎందుకు అంత కక్ష అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి? మద్ది పాటి వెంకటరాజు ప్రశ్నించారు. అధికారం లోకి వచ్చేదాకా బీసీ జపం చేసి, వచ్చిన తరువాత అణచివేతే లక్ష్యంగా పని చేస్తున్నారని మండిపడ్డారు. అయ్యన్నపాత్రుడు, రాజేష్‌ల అక్రమ అరెస్టులను ఖండించారు. బీసీ ఆత్మీయ సమావేశంలో ఏ బీసీ నేతను అరెస్టు చేయాలో నిర్ణయించుకున్నారా అని అడిగారు. సీఐడీ అధికారులు సిగ్గువదిలి పని చేస్తున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు సతీమణి పట్ల సీఐడీ అధికారులు దురుసుగా ప్రవర్తించారని వెంకటరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైసీపీ వాలంటీర్లలా మారిన సీఐడీ పోలీసులు: గ్రీష్మ



సీఐడీ పోలీసులు వైసీపీ వాలంటీర్లలా మారారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో వైసీపీ భూకబ్జాల్ని ప్రశ్నిస్తున్నారనే అయ్యన్న పాత్రుడిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారన్నారు. అయ్యన్న ఒంటిపై ఒక్క దెబ్బపడి నా వేలాది మంది కార్యకర్తలతో రాష్ట్రంలోని పోలీసు స్టేషన్లన్నీ ముట్టడిస్తామని హెచ్చరించారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఐడీ పోలీసుల పేరుతో నెంబర్ ప్లేట్లు లేని వాహనాల్లో 200మంది అర్ధరాత్రి మద్యం తాగి వచ్చి తలు పులు బద్దలు కొట్టి కుటుంబ సభ్యుల్ని బెదిరించి అయ్యన్నపాత్రుడిని బలవంతంగా తీసుకెళ్లారని వివరించారు. అరెస్టులను ఆమె తీవ్రంగా ఖండిచారు. అయ్యన్న పాత్రుడు అరెస్టు ఉత్తరాంధ్ర బీసీలపై జరుగు తున్న దమనకాండకు నిదర్శనమన్నారు. వివేక హత్యపై సీఎం చెల్లెలు షర్మిల ఇచ్చిన వాంగ్మూలం ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమైందని, దాని నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే అయ్యన్నను అక్రమంగా అరెస్టు చేశారని చెప్పారు.వైసీపీ పాలనలో రేపిస్టులు, శాడిస్టులు, ఎర్ర చందనం స్మగ్లరు, దొంగలు ప్రశాంతంగా బయట తిరుగుతున్నారని, పోలీసులు మాత్రం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని గ్రీష్మ ధ్వజమెత్తారు.

## రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు: దూండీ రాకేష్ హెచ్చరిక



రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండీ రాకేశ్ హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో భూ దోపిడీని ప్రశ్నిస్తున్నందుకే అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. అరాచకాల్ని ప్రశ్నిస్తే అర్ధరాత్రులు అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. అర్ధరాత్రులు దొంగలొస్తారేమోనని ఒకప్పుడు భయం ఉండేదని, ఇప్పుడు సీఐడీ పోలీసులు దొంగల్లా వచ్చి ఎవర్ని ఎత్తుకెళ్తారోనని భయపడవలసి వస్తోందన్నారు. అసలు వస్తున్నది పోలీసులో, దొంగలో అర్థం కావడం లేదని రాకేష్ చెప్పారు.

## జగన్ రెడ్డి తొత్తులుగా పోలీసులు: శ్రీరామ్ చినబాబు



సీఐడీ పోలీసులు జగన్‌రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని టీడీపీ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మండిపడ్డారు. బీసీలను చూస్తే జగన్‌రెడ్డికి బీపీ ఎందుకు పెరిగిపోతోందో అర్థంకావడం లేదన్నారు. ఉత్తరాంధ్రలో వైసీపీ భూ కబ్జాలు, అరాచకాలు ప్రశ్నిస్తున్నారనే అయ్యన్నపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. అయ్యన్న పాత్రుడు పేరు వింటేనే జగన్‌రెడ్డి, విజయసాయి రెడ్డి వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. అరాచకాలకు పాల్పడుతున్న పోలీసులు ముందు రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని శ్రీరామ్ చినబాబు హెచ్చరించారు.

## శాడిస్ట్ పాలనలో అక్రమ అరెస్టులు: పారా రామకృష్ణ



జగన్‌రెడ్డి శాడిస్ట్ పాలనలో అక్రమ అరెస్టులు పెరిగిపోతున్నాయని టీడీపీ ఎన్‌ఆర్‌ఐ దక్షిణాఫ్రికా విభాగం అధ్యక్షులు పారా రామకృష్ణ అన్నారు. బీసీ నేత అయ్యన్న పాత్రుడు అక్రమ అరెస్ట్‌ను ఖండించారు. మూడు రాజధానుల విషయంలో ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మూడున్నరేళ్లల్లో 24 మంది బీసీలను హత్య చేసినా, 3 వేల దాడులు జరిగినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఒక్క బీసీ కూడా జగన్ రెడ్డికి ఓటు వేసే పరిస్థితి లేదని పారా రామకృష్ణ పేర్కొన్నారు.

# ప్రవాసాంధ్రులకు అండగా నిలుస్తాం!

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్

### బహ్రైయిన్ లో ఎన్‌ఆర్‌ఐ టిడిపి ఘనస్వాగతం



బహ్రెయిన్ (చైతన్యరథం), నవంబర్ 3: కష్టాల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టిడిపి జనార్ధన్ భరోసా ఇచ్చారు. మూడురోజుల పర్యటనలో భాగంగా గురువారం బహ్రెయిన్ చేరుకున్న జనార్ధన్ కు ఎన్ ఆర్ఐ టిడిపి గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సాయంత్రం బహ్రెయిన్‌లోని పలు లేబర్



క్యాంపులను జనార్ధన్ సందర్శించి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు జనార్ధన్ ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. కొందరు ఏజంట్లు పని ఇప్పిస్తామని చెప్పి తమను ఇక్కడకు తీసుకొచ్చి వదిలేసి వెళ్లిపోయారని అన్నారు. చాలా ంది ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదన్నారు. టిడిపి మెంబర్ షిప్ తీసుకున్న వారికి ఇన్సూరెన్స్‌తోపాటు ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇక్కడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను బహ్రెయిన్ ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. జాబ్ లేని వారికి ఉద్యోగం కల్పించేందుకు టిడిపి గల్ఫ్ కౌన్సిల్ విభాగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ వెంట ఎన్‌ఆర్‌ఐ టిడిపి బహ్రెయిన్ విభాగం అధ్యక్షుడు రఘునాథ్ బాబు, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు మోహన్, శివ, ఎం.హరిబాబు తదితరులు పాల్గొన్నా రు. శుక్రవారం నాడు బహ్రెయి న్ లో నిర్వహించే ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో టిడి జనార్ధన్ పాల్గొంటారు.

## షర్మిల వాగ్మూలాన్ని పక్కదారి పట్టించేందుకే అక్రమ అరెస్టులు: కాల్వ శ్రీనివాసులు



బాబాయ్ హత్యలో షర్మిల వాగ్మూలం అంశాన్ని పక్కదారి పట్టించేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా.... బీసీ నాయకులంటే ఎందుకు జగన్‌రెడ్డికి బీపీ. విజయసాయిరెడ్డి భూదందాపై పోరాటం సాగిస్తున్న అయ్యన్నపై కక్షసాధింపే ఇది. నకిలీ డాక్యుమెంట్ల విషయంలో ధర్మాన ప్రసాద్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? రాష్ట్రంలో విధ్వంసకర పాలన చేస్తూ, మరో వైపు విద్వేష రాజకీయాలకు తెరతీసి అనేక సార్లు ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఉత్తరాంధ్ర బీసీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు అరెస్ట్ ను చూస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారనిపిస్తుంది. సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసిన తీరు, వ్యవహరించిన విధానం చట్టవ్యతిరేకం. టీడీపీ బీసీ పార్టీగా ఉంటూ వెనకబడిన వర్గాలకు వెన్నుముకగా ఉంటున్నందున బీసీలను బయపెట్టి టీడీపీపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. రుషికొండపై అయ్యన్న పోరాటం అలుపెరగనిది, అన్యన్యసామాన్యమైనదని కాల్వ శ్రీనివాసులు చెప్పారు.

## పోరాటానికి భయపడుతున్న జగన్

- జవహర్



అయ్యన్న పాత్రుడి పోరాటానికి జగన్‌రెడ్డి భయపడుతున్నారని మాజీ మంత్రి జవహర్ చెప్పారు. అర్ధరాత్రి అక్రమాలకు జగన్ పాలన నిదర్శనమన్నారు. బలహీన వర్గాలపై దాడి చేయటం జగన్‌రెడ్డికి అలవాటుగా మారిందని మండిపడ్డారు. జగన్ పగ, ప్రతీకారం తీర్చే సాధనంగా సునీల్ కుమార్ వ్యవహరిస్తున్నారని చెప్పారు. జగన్ బాబాయి హత్యోదంతం నుంచి ప్రజలను దారి మళ్ళిస్తున్నాడన్నారు. చెల్లెలి ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలని, అంతపుర కుట్రలో భాగస్వాములెవరో తేల్చాలని జవహర్ డిమాండ్ చేశారు.

## అరాచకానికి కేరాఫ్ అడ్రస్ ఏపీసీఐడీ: ఎమ్మెల్యే డోలా



ఏపీ సీఐడీ పోలీసులు అరాచకానికి, అక్రమ అరెస్టులకు కేరాఫ్ అడ్రస్ గా మారారని ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు. అయ్యన్నపాత్రుడు ఏం చేశారని అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారని ప్రశ్నించారు. వైసీపీ నేతలు బూతులు తిట్టినా, రేప్‌లు, హత్యలు, దాడులు చేసినా పోలీసులు నోరెత్తరని, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించిన 70 ఏళ్లు పైబడిన అయ్యన్నపాత్రుని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఇబ్బంది పెట్టాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని బాల వీరాంజనేయ స్వామి హెచ్చరించారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం: పీతల సుజాత



వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. అయ్యన్న పాత్రుడు అరెస్టు చేయడాన్ని ఆమె ఖండించారు. గతంలో అచ్చెన్నాయుడు ఇపుడు అయ్యన్నపాత్రుడు వరకు జరిగిన వ్యవహారాలు వైసీపీ చేస్తున్న దారుణాలకు ఉదాహరణలన్నారు. సబ్బం హరి, కళా వెంకట్రావు, పల్లా శ్రీనివాసరావు ఆస్తులు ధ్వంసం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రశ్నించడమే అయ్యన్నపాత్రుడు చేసిన నేరమా అని సుజాత అడిగారు. వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కబ్జాలను వెలికితీస్తున్నారని కక్ష: పితాని



టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్ అరెస్టులను మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఖండించారు. ఉత్తరాంధ్రలో వైసీపీ భూకబ్జాలు వెలికితీస్తున్నారని అయ్యన్నపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలను ప్రశ్నిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలను అక్రమ కేసులతో వేధిస్తున్నారని మండిపడ్డారు.జగన్‌రెడ్డికి తొత్తుగా మారిన పోలీసులు ముందురోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని పితాని హెచ్చరించారు. బీసీలపై జగన్ రెడ్డి చేస్తున్న ధమనకాండను బీసీలంతా తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు.

## రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడుస్తోంది: ఆలపాటి రాజా




రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజా అన్నారు. ఎటువంటి నోటీసులు లేకుండా అయ్యన్నపాత్రుడిని అర్ధరాత్రి సమయంలో గోడదూకి ఇంట్లోకి వెళ్లి అరెస్టు చేయడం జగన్ రెడ్డి శాడిజానికి నిదర్శనమని పేర్కొన్నారు. సీఐడీ పోలీసులు రౌడీల మాదిరి మద్యం తాగి ఇళ్లలోకి జొరపడటం, బూతులు తిట్టడం నీచాతినీచమైన చర్య అన్నారు. సీఐడీ పోలీసులు జగన్ రెడ్డి ప్రైవేటు సైనికుల్లా మారారని మండిపడ్డారు. బీసీ నేతలపై జగన్ రెడ్డి ప్రభుత్వం కక్షగట్టి అణచివేత చర్యలకు పాల్పడుతోందన్నారు. త్వరలోనే దీనికి ప్రజాకోర్టులో మూల్యం చెల్లించుకోక తప్పదని రాజా హెచ్చరించారు.

## పిరికిపంద, నీతిమాలిన చర్య: నక్కా ఆనంద్‌బాబు



అయ్యన్నపాత్రుడు, రాజేష్‌ల అక్రమ అరెస్టలను జగన్‌రెడ్డి పిరికిపంద, నీతిమాలిన చర్యగా మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు అభివర్ణించారు. జగన్‌రెడ్డి అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే అయ్యన్నపాత్రుడుని అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కోర్టులు చీవాట్లు పెట్టినా పోలీసులకు చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. తప్పు మీద తప్పు చేస్తున్నారని చెప్పారు. ప్రహరి గోడకు, సీఐడీకి ఏం సంబంధం? క్రైమ్ జరిగితే లోకల్ పోలీసులు ఉంటారన్నారు. అయ్యన్నపాత్రుడు ఆరుసార్లు ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచారు. ముఖ్యమంత్రి ఆనందం కోసం సీఐడీ పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను జైలు పక్షి అయినందున అందరూ జైలుకు వెళ్లాలనే రాక్షసానందం జగన్ రెడ్డిది అన్నారు.

## అయ్యన్నపాత్రుడు అరెస్టు అనైతిక చర్య : ధూళిపాళ్ల



మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టు అనైతిక చర్యగా మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. సీఐడీ వ్యవస్థలో ఉన్న ఉద్యోగులు పోలీసులా? దొంగలా? అని ప్రశ్నించారు. పోలీసుల అయితే గోడలు దూకి రావాల్సిన అవసరం ఏమిటి? బీసీలపై జగన్మోహన్ రెడ్డికి అంత కోపం ఎందుకు? అర్ధరాత్రులు గోడలెక్కి తలుపులు పగలగొట్టి అరెస్టు చేయవలసిన అంత నేరం అయ్యన్నపాత్రుడు ఏం చేశారని ప్రశ్నించారు. మంత్రిగా చేసిన వ్యక్తిని ఈ విధంగా దౌర్జన్యంగా, అక్రమంగా అరెస్టు చేయటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసం వ్యవస్థలను నాశనం చేస్తున్నారని ధూళిపాళ్ల మండిపడ్డారు.

# రాజకీయ రాక్షసుడు జగన్ రెడ్డి!

- సమిష్టి పోరాటంతో అరాచక ప్రభుత్వాన్ని తరిమికొడదాం
- తూర్పుగోదావరి టిడిపి సర్వసభ్య సమావేశంలో యనమల పిలుపు



రాజమహేంద్రవరం (చైతన్యరథం), నవంబర్ 3: రాక్షస రాజకీయాలకు ప్రతినిధిగా జగన్మోహన రెడ్డి ప్రజలను పీడించుకు తినడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలిలో ప్రతిపక్ష నాయకులు యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. ఇతిహాసాలలో రాక్షసుల పాలన గురించి చదివామని, రాక్షస పాలన ఎలా ఉంటుందో ఏపీ ప్రజలు ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాని ఆయన అన్నారు. మహిషాసురుడిని అంతమొందించడానికి దేవతలు ఒక ఆదిపరాశక్తిగా అవతరించినట్లు ఏపీలో జగన్మోహనరెడ్డి పాలనను అంత మొందించడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తమతో కలిసి వచ్చే ఇతర రాజకీయ శక్తులను కూడా కలుపుకుని సంఘటితశక్తిగా పోరాడాలని యనమల పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం జెఎన్ రోడ్డులోని ఎస్.వి ఫంక్షన్ హాలులో గురువారం నాడు జరిగిన తూర్పుగోదావరి జిల్లా టిడిపి సర్వసభ్య సమావేశంలో యనమల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్ తన తప్పులను ఎత్తిచూపే వారిపై అక్రమ కేసులు బనాయించి వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని ఆయన విమర్శించారు. జగన్ పాలనా వైఫల్యాలను ప్రజలకువివరించి రానున్న ఎన్నికల్లో చంద్రబాబుని సీఎం చేయడమే లక్ష్యంగా మనమంతా పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో శాసనసభ కౌరవసభగా మారిందని, మళ్ళీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగు పెడతానని చంద్రబాబు శపథం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆ శపథం నెరవేర్చడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు.

### దమ్ముంటే పోలీసులు లేకుండా బయటకు రండి: బుచ్చయ్యచౌదరి సవాల్

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడుగోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ బూత్‌కమిటీలను పటిష్టం చేయాలని, దిగువస్థాయి నుండి కార్యకర్తలు చైతన్య వంతులై ఈ అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు."తాడేపల్లి బూచాడి వస్తున్నాడు.. దమ్ముంటే సీఎం పోలీసులు లేకుండా బయటకురా.. నీకు ప్రజలు గుణపాఠంచెబుతారు"అని శుక్రవారం రాజానగరం నియోజకవర్గ పర్యటనకు వస్తున్న సిఎం జగన్మోహన రెడ్డికి బుచ్చయ్య సవాల్ చేశారు. ప్రజలు ఛీకొడుతు న్నా సిగ్గూ సరమూ లేకుండా జగన్ తాడేపల్లికే పరిమితమవుతున్నాడని, ఇటువంటి సీఎం మన కెందుకు అని ఆయన ప్రశ్నించారు. టిడిపి జోన్-2 సమన్వయకర్త, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అప్రజాస్వా మికపాలనపై బలమైన పోరాటాలకు పూర్వపు ఉభయగోదావరి జిల్లాల పరిధిల జోని ముప్పై ఐదు నియోజక వర్గాల నాయకులు, కార్యకర్తలను ఏకత్రాటి పైకి తీసుకు వస్తున్నామని తెలిపారు. పోలవరం, రోడ్ల దుస్థితి, లేట రేట్ తవ్వకాలు, ధాన్యం ధరలు, దళిత సమస్యలపై రానున్న ఆరు వారాల్లో టిడిపి వరుస పోరాటాలు చేపడుతుందని కార్యాచరణ ప్రకటించారు. టిడిపి వారిపైజగన్ పెట్టించే అక్రమ కేసులు కోర్టుల్లో నిలబడవని ఆయన స్పష్టం చేశారు. వివేకానందరెడ్డి హత్యపై సిబిఐలో జగన్ సొంత చెల్లే జగన్‌పై ఫిర్యాదు చేసిందని ఆయన చెప్పారు. ఈ అంశం నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అయ్య న్నపాత్రుడిని ఆఘమేఘాల మీద సిఐడి పోలీసులు వెళ్ళి తెల్లవారు జావ ఓన అరెస్టు చేశారని పుల్లారావు ఆరోపించారు.

### చంద్రబాబుపాలనలో బిసిలకు పెద్దపీట: రెడ్డి సుబ్రహ్మణ్యం

శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, రామచంద్రపురం టిడిపి ఇంఛార్జి రెడ్డి సుబ్రమణ్యం మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో బిసిలకు పెద్దపీట వేశారని చెప్పారు. ఇప్పుడు కీలక పోస్టులన్నీ ముఖ్యమంత్రి జగన్ తన సామాజికవర్గానికి చెందిన వారితో నింపేశారని విమర్శించారు. జగన్ పాలన అంతా ప్రజలను ఛార్జీలు, పన్నులతో బాదుడే బాదుడు.. ప్రకృతి వనరులన్నీ దోపిడీయే దోపిడి.. వైసీపీ పాలనలో లోపాలు ఎత్తిచూపితే ప్రతిపక్ష నేతలపై కేసులే కేసులు.. అని సుబ్రహ్మణ్యం ఆరోపించారు.

### బాబాయ్ హత్యపై ఏం సమాధానం చెబుతావ్: బండారు

మాజీ మంత్రి బండారు సత్య నారాయణమూర్తి మాట్లాడుతూ మా చిన్నాన్న హత్యను మా అన్నయ్య చేయించాడని సొంత చెల్లే షర్మిల చెప్పిందని.. దీనిని బట్టి జగన్ నైజం అర్థం చేసుకోవచ్చునని అన్నారు. చెత్త మీద పన్ను చేసిన చెత్తనా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని ఆయన మండిపడ్డారు. అమరావతి యాత్రను ఉత్తరాంధ్రలో విజయవంతం చేస్తామని బండారు చెప్పారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ పదవ తేదీ నుంచి అమరావతి రైతుల మహాపాదయాత్రను విజయవంతంగా పునప్రారంభి ద్దామని పిలుపునిచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద ఎత్తున పాదయాత్ర విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యాత్రను డైవర్ట్ చేయడానికి అయ్యన్నపాత్రుడు అరెస్ట్ పేరిట ప్రయత్ని స్తున్నారని చెప్పారు. రోడ్డు సమస్యలు, పోలవరంపై పోరాటం చేస్తుంటే జడిసిపోయి అరెస్టులు చేస్తున్నా రని చెప్పారు. టిడిపి బలోపేతంగా వుంది... అందుకే జగన్‌కు భయం.. అని చినరాజప్ప అన్నారు.

### అరాచక పాలనకు పరాకాష్ట: గొల్లపల్లి సూర్యారావు

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అరెస్టు ప్రభుత్వ అరాచకానికి పరాకాష్ట అన్నారు. జగన్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తూర్పు గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల టిడిపి అధ్యక్షులు కెఎస్ జవహర్, జ్యోతుల నవీన్ కుమార్, శ్రీమతి రెడ్డి అనంతకుమారి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బండారు సత్యానందరావు, ఎస్.వి. ఎస్.ఎన్.వర్మ, వనమాడి కొండబాబు, దాట్ల సుబ్బరాజు, అయితాబత్తుల ఆనందరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల టిడిపి ఇంఛార్జులు యనమల కృష్ణుడు, వరుపుల రాజా, అమలాపురం పార్లమెంట్ ఇంఛార్జి గంటి హరీష్ బాలయోగి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శులు యర్రా వేణు గోపాలరాయుడు,మెట్ల రమణబాబు, నాగిడి నాగేశ్వరరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్‌బాబు, హెచ్.ఆర్.డి సభ్యులు నేదునూరి వీర్రాజు, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, కాకినాడ జిల్లా తెలుగు మహిళ, తెలుగుయువత అధ్యక్షులు సుంకర పావని, యనమల శివరామకృష్ణన్,టిడిపి నాయకులు కాశినవీన్‌కు మార్,పెచ్చెట్టిబాబి,కుడుపూడిసత్తిబాబు, చెరుకూసాయిరామ్, బోళ్ళ వెంకటరమణ,బొబ్బా ప్రభాత్‌కుమార్, ఆకుల రామకృష్ణ, రెడ్డి మణి తదితరులు పాల్గొన్నారు. పూర్వ ఓపు తూర్పుగోదావరి జిల్లాలోని 19అసెంబ్లీ నియో జకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్ ఈ సమావేశానికి హాజరైంది.

### ముఖ్యనేతల అరెస్టుతో ఆందోళన

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టుపై జాతీయ రహదారిపై ఆందోళనకు వేదికపై నుండే మాజీ హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.సమావేశం జరుగుతున్న ఎస్.వి ఫంక్షన్‌హాలు బయట మోహరించిన పోలీసులు టిడిపి ముఖ్య నేతలను అరెస్ట్ చేయడంతో జెఎన్ రోడ్డులో ఉద్రిక్తత నెలకొంది. అయితే పోలీసుల కళ్ళుగప్పి లాలాచెరువు సెంటర్ వద్ద జాతీయ రహదారిపైకి చేరుకున్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి ఆందోళనకు దిగారు.

# జోరు వానలో పరిటాల సునీత పాదయాత్ర

- ముత్తవకుంట్ల నుంచి కనగాపల్లి వరకు 12 కిలోమీటర్లు
- రాజకీయాల కోసం కాదు.. రైతుల కోసమే పాదయాత్ర
- జగన్ పాలనలో పురుగుల మందులు ఆత్మహత్యలకే ఉపయోగం
- జగన్ పాలనపై నిప్పులు చెరిగిన పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 3: వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కళ్లలో ఆనందం లేకుండా పోయిందని.. జగన్ బటన్ నొక్కే ముఖ్యమంత్రి అవుతారు కానీ రైతు ముఖ్యమంత్రి ఎప్పటికీ కాలేరని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. భారీ వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని తెలుసుకుని.. రైతులను పరామర్శించేందుకు గురువారం పరిటాల సునీత పాదయాత్ర చేపట్టారు. రైతు కోసం తెలుగుదేశం పేరుతో మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి మండలం ముత్తవకుంట్లలో ఉదయం సునీత పాదయాత్ర ప్రారంభమైంది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకుల మధ్య పాదయాత్ర సాగింది. వర్షం వచ్చినా కూడా పాదయాత్ర కొనసాగించారు. వర్షంలోనే తడుస్తూ రైతుల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. మార్గ మధ్యలో పరిటాల శ్రీరామ్ కూడా పాదయాత్రలో పాల్గొన్నారు. ముత్తవకుంట్ల నుంచి ప్రారంభమైన యాత్ర తల్లిమడుగుల, బాలే పాల్యం, కోనాపురం గ్రామాల మీదుగా కనగానపల్లి మండల కేంద్రం వరకు సాగింది. కనగానపల్లి మండల కేంద్రం సునీత రాకతో జనసంద్రంగా మారింది. రైతులు, పలు సంఘాల నాయకులు ఆమె పాదయాత్రకు మద్దతు పలికారు. అనంతరం పరిటాల శ్రీరామ్ తో కలసి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. అయితే అక్కడ తహసీల్దార్ లేకపోవడంతో.. కార్యాలయం గోడకు వినతి పత్రం అతికించారు.



## అసలు ఈ ప్రభుత్వం పని చేస్తోందా?

భారీ వర్షాల కారణంగా ఉమ్మడి జిల్లాలో సుమారు 300 కోట్లకు పైగా పంట నష్టం వాటిల్లిందని పరిటాల సునీత అన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో నష్టం ఎక్కువగా ఉందని దానిని క్షేత్రస్థాయిలో తెలుసుకుని రైతులకు ధైర్యం చెప్పేందుకు యాత్ర చేస్తున్నట్టు ఆమె చెప్పారు. ఇంత పంట నష్టం జరిగినా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడున్నారని సునీత నిలదీశారు. కనీసం ఒక్కరైనా రైతులను పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. అందుకే నేను స్వయంగా రైతుల కష్టాలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేసినట్టు చెప్పారు. ఎన్నికలకు ఇంకా ఒకటిన్నర సంవత్సరం గడువు ఉందని.. ఇది రాజకీయాల కోసం చేయడం లేదని.. రైతులకోసమని ఆమె స్పష్టం చేశారు. పంట నష్టం అంచనాలో ప్రభుత్వం మరోసారి రైతులను మోసం చేస్తోందని.. తక్కువ స్థాయిలో పంట నష్టపోయినట్టు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పొలాలవైపు వచ్చి చూడాలన్నారు. రైతులు ఎంత పంట నష్టపోయారో చెప్పలేనప్పుడు ఇక రైతు భరోసా కేంద్రాలు ఎందుకని ప్రశ్నించారు. అధికారుల వద్దకు వెళ్లి వినతి పత్రం అందజేస్తే అవి చెత్త బుట్టలో పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు గతంలో ఇస్తానన్న ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదన్నారు. చెన్నేకొతపల్లిలో బటన్ నొక్కి ఇన్సూరెన్స్ ఇస్తానన్న సీఎం జగన్ ఇదే నియోజకవర్గంలో ఎంతో మంది రైతులకు ఇన్సూరెన్స్ రాని విషయం తెలుసుకోవాలన్నారు. మా ప్రభుత్వం డ్రిప్, స్ప్రింకర్లు, యంత్రపరికరాలు, ట్రాక్టర్లు ఇచ్చామని.. కనీసం ఈ మూడేళ్లలో ఒక్క రైతుకైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో రైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని.. చివరకు విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే వరకు వచ్చారన్నారు. అందుకే రైతులు ఈబాధలు తట్టుకోలేక డ్రిప్ వైర్లను ఉరి తాళ్లు మార్చుకుంటున్నారని.. పొలాలకు వేయాల్సిన పురుగుల మందును ఆత్మహత్యలు చేసుకునేందుకు వినియోగించుకుంటున్నారని అన్నారు. ఈ ముఖ్యమంత్రి బటన్ నొక్కే ముఖ్యమంత్రి అవుతారు తప్ప.. ఎప్పటికీ రైతు పక్షపాత ముఖ్యమంత్రి కాలేరన్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నాటి ప్రభుత్వం చొరవ ఇప్పుడేది?

గత ప్రభుత్వం రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిస్తే ఈ ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు కోసం చేస్తున్న ఈ పాదయాత్రలో రైతులు చెబుతున్న కష్టాలు వింటుంచే బాధ కల్గిందని.. పంటలు నష్టపోయి ఇంత కష్టంలో నేతలు ఎక్కడున్నారని ప్రశ్నించారు. గతంలో క్రమం తప్పకుండా ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ లు ఇచ్చే వారని.. అలాగే భారీ వర్షాలకు నష్టం జరిగినప్పుడు తక్షణమే స్పందించేదని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం కనీసం ఆ ఆలోచన కూడా చేయలేదన్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల సబ్సిడీలు, పరికారలు ఇచ్చి ఆదుకుని చంద్రబాబు వ్యవసాయానికి కొత్త జీవం పోశారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నుంచి భరోసా లేక రైతులు పురుగుల మందులు తాగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని శ్రీరామ్ అన్నారు. అందుకే ఈ ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు పరిటాల సునీత పాదయాత్ర చేస్తున్నారని.. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.






## చీరలు, బూట్లలో రూ.4 కోట్ల విదేశీ కరెన్సీ

ముంబై,నవంబరు 3: ముంబై ఎయిర్‌పోర్ట్ కస్టమ్స్ అధికారులు ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న రూ.4కోట్ల విలువైన విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి లగేజీలను అధికారులు తనిఖీ చేశారు.వారివారి వద్ద చీరలు, బూట్లు, సూట్ కేసుల్లో దాచి ఉంచిన రూ.4.1 కోట్ల విలువైన 4.97లక్షల అమెరికన్ డాలర్ నోట్లను పట్టుకున్నారు. అమెరికా డాలర్లలను ఓ వ్యక్తి తన బూట్లలో, మరో వ్యక్తి పట్టుచీరలో, సూట్ కేసులో పెట్టారు. ముగ్గురు ప్రయాణికుల్ని బుధవారం అరెస్టు చేశారు.ఆ ముగ్గురిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా,14రోజులు రిమాండ్ విధించారు.

### రూ.1.39కోట్ల విలువైన బంగారం స్వాధీనం

అదే సమయంలో దుబాయ్ నుంచి విమానంలో దిగిన మరో ఇద్దరు మహిళల వద్ద ముంబై ఎయిర్‌పోర్ట్ కస్టమ్స్ అధికారులు 2.65 కిలోల 24 క్యారెట్ల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.1.39 కోట్లని అంచనా. ఆ ఇద్దరు మహిలలు జీన్ ఫ్యాంట్ల కింద బ్యాండేజ్ లాంటి కట్టు కట్టారు. ఆ కట్టు లోపల బంగారం దాచారు.

# గుజరాత్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## డిసెంబరు 1, 5న రెండు దశల్లో ఎన్నికలు




న్యూఢిల్లీ, నవంబరు 3: గుజరాత్ శాసనసభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. గుజరాత్‌లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయని భారత ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ రాజీవ్ కుమార్, కమిషనర్ అనూప్ చంద్ర పాండే మీడియాకు తెలిపారు. మొదటి దశ డిసెంబరు 1వ తేదీన, రెండో దశ డిసెంబరు 5వ తేదీన పోలింగ్ జరుగుతుందని చెప్పారు. తొలి విడుతలో 89 స్థానాలకు, రెండవ విడుతలో 93 స్థానాలకు పోలింగ్ జరుగుతుందని రాజీవ్ కుమార్ చెప్పారు. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయన్నారు. జనరల్ 142, ఎస్టీ 13, ఎస్సీ 27 స్థానాలు ఉన్నట్లు వివరించారు. 51,782 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో మొత్తం 4,90,89765 మంది ఓటర్లలో తొలిసారి 4,61,494 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 2017లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకుని అధికారం చేజిక్కించుకుంది. ఈ సారి బీజేపీ, కాంగ్రెస్, ఆప్ మధ్య గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. గుజరాత్ శాసనసభ ఫిబ్రవరి 18, 2023లో ముగియనుంది.

హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ ఎన్నికలకు ప్రత్యేక అబ్జర్వర్‌ను నియమించినట్లు రాజీవ్ కుమార్ తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తేదీలను ఈసీ గత నెలలో ప్రకటించిన విషయం తెలిసిందే. డిసెంబరు 8న హిమాచల్ ప్రదేశ్‌తో పాటు గుజరాత్ రాష్ట్ర శాసనసభ ఓట్లను లెక్కిస్తారు.

# ఎల్ఈటీ ఉగ్రవాది ఆరిఫ్ మరణశిక్షను ధృవీకరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, నవంబరు 3: ఎర్రకోటపై 2000లో డిసెంబరు 22న జరిగిన దాడి కేసులో లష్కరే తోయిబా (ఎల్ఈటీ) ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్ మరణశిక్షను సుప్రీంకోర్టు గురువారం ధృవీకరించింది. ఈ కేసులో తనకు విధించిన మరణశిక్షను పున:సమీక్షించాలని ఆరిఫ్ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉదయ్ ఉమేష్ లలిత్,జస్టిస్ బేల ఎం.త్రివేదిలతోకూడిన ధర్మాసనం తిరస్కరించింది. ఎర్రకోటపై దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా ముగ్గురు మరణించారు. ఈ కేసులో 2005 నవంబరులో ట్రయల్ కోర్టు మహ్మద్ ఆరిఫ్‌కు మరణశిక్ష విధించింది. 2007లో ఢిల్లీ హైకోర్టు ఆరిఫ్‌కు విధించిన మరణశిక్షను సమర్థించింది. ఆ తరువాత 2011 ఆగస్టులో మహ్మద్ ఆరిఫ్ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అయితే, 2016లో ఆయన రివ్యూ పిటిషన్‌ను మళ్లీ విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మహ్మద్ ఆరిఫ్ నేరం రుజువైనందున ట్రయల్ కోర్టు తీర్పును ధృవీకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.





# అవినీతిని ఉపేక్షించేది లేదు

## 'విజిలెన్స్ వీక్'లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, నవంబరు 3: అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేదిలేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం జరిగిన విజిలెన్స్ వీక్ కార్యక్రమంలో ఆయన మాట్లాడరు. అవినీతి పరులకు వ్యతిరేకంగా వ్యవహరించే విషయంలో ఏజెన్సీలు, అధికారులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అవినీతి పరులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోకూడదన్న సందేశం ఇచ్చారు. అటువంటి వారికి రాజకీయ, సామాజిక రక్షణ లభించకూడదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. "అవినీతి అన్నది ఓ దెయ్యం. దానికి దూరంగా ఉండాలి. గత ఎనిమిదేళ్ల నుంచి వ్యవస్థను మర్చేం దుకు కృషి చేస్తున్నాం. చాలా సందర్భాల్లో అవినీతికి పాల్పడిన వారు, అభియోగాలు రుజువై జైలుకు వెళ్లొచ్చినా కానీ కీర్తింపబడుతున్నారు. భారత సమాజానికి ఇది మంచిది కాదు. నేడు కూడా అవినీతిపరులను సమర్థిస్తూ కొందరు మాట్లాడుతున్నారు. సమాజం పట్ల వారికున్న బాధ్యత, కర్తవ్యాన్ని తెలియజేయవలసిన అవసరం ఉంది"అని ప్రధాని మోడీ చెప్పారు.




# ఎట్టకేలకు ఇజ్రాయిల్ ప్రధానిగా బెంజిమన్ నెతన్యాహు



ఇజ్రాయిల్: ఇజ్రాయిల్ ప్రధానిగా బెంజమిన్ నెతన్యాహు ఎన్నికయ్యారు. ఇజ్రాయెల్ చరిత్రలో అత్యంత మితవాద ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మాజీ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సిద్ధమయ్యారు. ఇజ్రాయెల్ తాత్కాలిక ప్రధాన మంత్రి యైర్ లాపిడ్ గురువారం తన ప్రత్యర్థి బెంజమిన్ నెతన్యాహు విజయంపై అభినందించారు. ఎన్నికలు జరిగిన రెండు రోజుల తర్వాత ఓటమిని అంగీకరించారు. కేంద్ర ఎన్నికల కమిటీ నిర్ణయం ప్రకారం 99 శాతం వరకు ఓట్లు లెక్కించారు. నాలుగు సంవత్సరాలలో దేశంలో జరిగిన ఐదు ఎన్నికల్లో అనుభవజ్ఞుడైన హాక్ కుడి-వింగ్ పర్యవేక్షణలో ఫలితాలు ప్రకటించారు. ప్రధాని లాపిడ్ నెతన్యాహును అభినందిస్తూ వ్యవస్థీకృత అధికార మార్పిడిని సిద్ధం చేయాలని తన మొత్తం కార్యాలయాన్ని ఆదేశించినట్లు చెప్పారు. ఈ మేరకు లాపిడ్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్ పార్టీ, దాని అల్ట్రా-ఆర్థోడాక్స్ యూదు మిత్రులు, రెలిజియస్ జియోనిజం అని పిలువబడే తీవ్రవాద కూటమి ఇజ్రాయెల్ లోని 120-సీట్ల పార్లమెంటులో స్పష్టమైన మెజారిటీ కోసం బరిలో నిలిచాయి. ఇది ఇజ్రాయిల్ లో రాజకీయ ప్రతిష్టంభనకు ముగింపు పలికింది. నెతన్యాహు ప్రత్యర్థి అయిన లాపిడ్ గతంలో తన సెంట్రిస్ట్ యెష్ అటిడ్ పార్టీ మద్దతుదారులతో మాట్లాడుతూ దేశం అన్ని ఓట్లను లెక్కించే వరకు వేచి ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. మిగిలిన ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే నెతన్యాహుకు మద్దతిచ్చే కూటమి ఇప్పటికే 64 స్థానాలను కైవసం చేసుకుంది. చిన్న వామపక్ష మెరెట్జ్ పార్టీ కనిష్టంగా నాలుగు సీట్లు సాధించడానికి అవసరమైన 3.25 శాతం థ్రెషోల్డ్ కంటే తక్కువగా ఉంది. అయితే అది మరింత తక్కువకు పడిపోయే అవకాశం కనిపించింది. 14 నెలల ప్రతిపక్షంలో ఉన్న తర్వాత 73 ఏళ్ల నెతన్యాహు తిరిగి అధికారపగ్గాలు చేపట్టనున్నారు. అవినీతి ఆరోపణలపై తనపై మోపిన అభియోగాలను నెతన్యాహు నిర్ద్వందంగా తిరస్కరించారు.

# విఫలమైన ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణి




సియోల్: ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విఫలమైంది. సియోల్ ప్రయోగాలకు ప్రతిస్పందనగా దక్షిణ కొరియా, యునైటెడ్ స్టేట్స్ తమ జాయింట్ ఎయిర్ డ్రిల్‌లను విస్తరింపజేస్తామని తెలిపాయి. ఉత్తర కొరియా గురువారం కొత్త ప్రయోగాల సందర్భంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించడంలో విఫలమైంది. దక్షిణ కొరియా సైన్యం, ప్యోంగ్యాంగ్‌పై ఆంక్షలను అమలు చేయాలని వాషింగ్టన్ అన్ని దేశాలను కోరింది.

ఈ చర్యను ప్యోంగ్యాంగ్ వెంటనే స్పందిస్తూ కోలుకోలేని, భయంకరమైన తప్పు అని పేర్కొంది. ఉత్తర జపాన్‌లోని కొన్ని ప్రాంతాలలోని ప్రజలు తాజా ప్రయోగాల సమయంలో వేరేప్రాంతానికి వెళ్లి ఆశ్రయం పొందవలసిందిగా ఆదేశించారు. ఇందులో ఐదు స్వల్ప-శ్రేణి క్షిపణులు ఉన్నాయి. గురువారం నాటి ప్రయోగాలలో అతిపెద్దది విఫలమైనట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. యునైటెడ్ స్టేట్స్ స్పందిస్తూ జి7 క్లబ్ ఆఫ్ రిచ్ నేషన్స్ క్షిపణులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొంది. యుఎస్ డిఫెన్స్ సెక్రటరీ లాయిడ్ ఆస్టిన్ ఐసిబిఎం ప్రయోగాన్ని చట్టవిరుద్ధమైనదని, అస్థిరపరిచేదని అభివర్ణించారు. పెంటగాన్ తన దక్షిణ కొరియా కౌంటర్ లీ జోంగ్-సప్‌తో కలిసి సంయుక్త వార్తా సమావేశంలో ఉత్తరాది చర్యలను బాధ్యతారహితంగా,నిర్లక్ష్యపూరితంగా అభివర్ణించారు.

యునైటెడ్ స్టేట్స్ లేదా దాని మిత్రదేశాల భాగస్వాములపై ఏదైనా అణు దాడి జరిగితే కిమ్ జోంగ్ ఉన్ పాలన యొక్క "చివరికి ఫలితాన్ని చూడాల్సి వస్తుందని ఆస్టిన్ ప్యోంగ్యాంగ్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశాడు. దక్షిణ కొరియా సైన్యం అందించిన సమాచారాన్ని వాషింగ్టన్ ధృవీకరించింది. ఇది ప్యోంగ్యాంగ్‌లోని సునాన్ ప్రాంతంలో ఉదయం 7:40 గంటలకు సుదూర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాన్ని గుర్తించినట్లు తెలిపింది. సియోల్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ మాట్లాడుతూ, ఐసిబిఎం 1,920 కిలోమీటర్ల ఎత్తులో సుమారు 760కిలోమీటర్లు (470 మైళ్ళు) ప్రయాణించిందని తెలిపారు. రెండవ దశ వేరుపడే సమయంలో విఫలమైనట్లు పేర్కొంది.

దక్షిణ ప్యోంగాన్ ప్రావిన్స్‌లోని కైచోన్ నుండి ఉదయం 8:39 గంటలకు ప్రయోగించబడిన రెండు స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణులుగా భావిస్తున్న వాటిని కూడా దక్షిణ కొరియా సైన్యం గుర్తించింది. సియోల్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ప్రకారం జపాన్ సముద్రం అని కూడా పిలువబడే తూర్పు సముద్రం వైపు మరో మూడు స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణులు పేల్చడం కూడా జరిగిందని పేర్కొంది. యుఎస్‌తో సన్నిహితంగా ఉంటూ నిఘాను పటిష్టం చేయడానికి పూర్తి సంసిద్ధంగా ఉన్నట్లు దక్షిణ కొరియా సైన్యం పేర్కొంది.

# మీ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకా అక్రమ అరెస్టులు?



● అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం : బొండా ఉమా

**విజయవాడ (చైతన్యరథం) నవంబరు 03:** మీ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకా, మీ అక్రమాలపై పోరాటం చేస్తున్నందుకా? టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు ఆయన కుమారుడిని అక్రమ అరెస్టు చేయడం దుర్మర్గమన్నారు. అయ్యన్న అరెస్టును నిరసిస్తూ విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న జగన్ రెడ్డి విధానాలను నిరసిస్తూ వినూత్నంగా కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన నిర్వహించారు. రాష్ట్రంలో బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపైనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి ఆదేశాల మేరకే ఈ అక్రమ అరెస్టులు జరిగాయన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో ప్రజలే జగన్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# అరెస్టుకు నిరసనగా ఏలూరు హైవేపై బైఠాయించిన గన్ని, బడేటి చంటి

**ఏలూరు (చైతన్యరథం) నవంబరు 03:** మాజీమంత్రి, బీసీ నాయకుడు అయ్యన్నపాత్రుడు, ఆయన చిన్న కుమారుడు రాజేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని ఖండిస్తున్నామని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు వ్యాఖ్యానించారు. అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఏలూరు హైవే కూడిలిలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటితో కలిసి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అయ్యన్న కుటుంబాన్ని టార్గెట్ చేసిందని, జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రశ్నిస్తుండడంతో కక్షసాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు వైసీపీ కార్యకర్తలుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అయ్యన్న, ఆయన



కుమారుడిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యన్న కుటుంబాన్ని జగన్‌రెడ్డి కావాలనే టార్గెట్ చేశారు



● విజయవాడలో గద్దె రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో నిరసన

**విజయవాడ (చైతన్యరథం) నవంబరు 03:** టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయన్నపాత్రుడు ఆయన కుమారుడు రాజేష్‌ను పోలీసులు అక్రమంగా తెల్లవారుజామున అరెస్టు చేయడం దారుణమని విజయవాడ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యన్న అరెస్టును ఖండిస్తూ గురువారం ఉదయం విజయవాడ బెంజి సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అయ్యన్న కుటుంబాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం మొదటి నుంచి టార్గెట్ చేసిందని, తమ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షకట్టి టీడీపీ నేతలను, శ్రేణులను అరెస్ట చేయిస్తున్నారని మండిపడ్డారు. అయ్యన్నకు ప్రాణహాని ఉందని ఆయనకు ఏమైన జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోచుకున్న వారిని వదిలి.. ప్రశ్నిస్తున్న వారిని అరెస్టు చేయడమా?

**నందిగామ టౌన్ (చైతన్యరథం) నవంబరు 03:** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడి అక్రమ అరెస్టును తాను తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ శ్రేణుల లక్ష్యంగా దాడులు, అక్రమ అసెస్టులకు పాల్పడుతుందని మండిపడ్డారు. అధికారపార్టీ నాయకులు, మంత్రులు వేల కోట్ల దోచుకుంటున్నా పట్టించుకోని పోలీసులు ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టడం దారుణమన్నారు. జగన్‌రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సౌమ్య వ్యాఖ్యానించారు.



# అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టును ఖండించిన దేగల ప్రభాకర్



**గుంటూరు (చైతన్యరథం) నవంబరు 03:** బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై జగన్ రెడ్డి కక్ష్య కట్టి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని టీడీపీ నేత దేగల ప్రభాకర్ మండిపడ్డారు. ఏపిలో అసలు ప్రజా స్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు. పోలీసులే గోడలు దూకి రావాల్సిన అవసరం ఏమిటని నిలదీశారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, అర్ధరాత్రులు గోడలెక్కి తలుపులు పగలగొట్టి అరెస్టు చేయవలసిన అవసరం సీఐడీకి ఏమొచ్చిందన్నారు. మాజీ మంత్రిగా ఉన్న వ్యక్తిని ఈ విధంగా దౌర్జన్యంగా అక్రమంగా అరెస్టు చేయటం ప్రజాస్వామ్యాన్ని అవాహస్యం చేయడమేనన్నారు. అర్ధరాత్రి అరెస్ట్‌లతో సిఐడి దొంగలు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిపై సిఐడిను అస్త్రంగా వాడుతున్నారని అన్నారు. అయ్యన్నను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బీసీలను కక్షగట్టి వేధిస్తున్నారు

● చదలవాడ అరవిందబాబు ఆగ్రహం



**నరసరావుపేట (చైతన్యరథం) నవంబరు 03:** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేతను అధికారపార్టీ కావాలనే ఇబ్బందులకు గురిచేస్తోందని నరసరావుపేట టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు మండిపడ్డారు. అయ్యన్న పాత్రుడు అక్రమ అరెస్ట్ దుర్మార్గమని, జగన్ రెడ్డి బిసిలను కక్ష్యగట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. బిసి వ్యతిరేక ప్రభుత్వాన్ని అంతమొందిస్తామని, బిసి నాయకుడు అయ్యన్న పాత్రుడును కాపాడుకుంటామని అరవిందబాబు వ్యాఖ్యానించారు.

# పుత్తా ఎల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలి : ఖాదర్ బాషా

**కమలాపురం (చైతన్యరథం) నవంబరు 03:** ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని గ్రామస్తులు ప్రజల పక్షాన పోరాటం చేస్తాము అంటే టిడిపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నామని పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన భయపడే ప్రసక్తి లేదని తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక క్వారీలను ఆపకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు అక్రమంగా అరెస్టు చేసిన టిడిపి నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టు అమానుషం



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 03: మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని సిఐడి పోలీసులు అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. మునిసిపల్ శాఖకు సంబంధించిన ప్రహరీ గోడకు సిఐడికి సంబంధం ఏంటి అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి జగన్‌రెడ్డి కక్ష సాధింపేనన్నారు.

● మండిపడ్డ జీవీ ఆంజనేయులు

రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం సిఐడిని అడ్డపెట్టుకొని టిడిపి నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న ఐటీడీపీ, టిడిపి నేతలు, కార్యకర్తలపైనే అక్రమ కేసులు పెట్టే పనిలో సిఐడి అధికారులు పనిచేయడం దుర్మార్గం. అక్రమ కేసులో ఉన్న అయ్యన్నపాత్రుడు, విజయ్, రాజేష్‌లకు సిఐడి పోలీసుల నుంచి ప్రాణహాని ఉందని, జగన్ రెడ్డి ప్రభుత్వానికి తొత్తుల వ్యవహరిస్తు అక్రమ కేసులు పెడుతున్న సిఐడి పోలీసుల విధానాలను ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీలపై జగన్‌రెడ్డి సాధిస్తున్నారని త్వరలోనే ప్రజలు ఆయనకు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అరెస్టు ప్రభుత్వ నిరంకుశ విధానాలకు పరాకాష్ట

● బండారు సత్యానందరావు మండిపాటు

అమరావతి (చైతన్యరథం) నవంబరు 03: అర్ధరాత్రి అరెస్టు ప్రభుత్వ నిరంకుశ విధానాలకు పరాకాష్ట అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు చింతకాయల రాజేష్‌ను అర్ధరాత్రి, గోడలు దూకి వెళ్లి మరి అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులను ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులును వేధించడమే వైసిపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని, దేశంలో రాష్ట్రంలోను లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందన్నారు.



అక్రమ కేసులు, అణచివేతలు ఎజెండాగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, తక్షణం అయ్యన్నపాత్రుని విడుదల చేయాలని సత్యానందరావు డిమాండ్ చేశారు.

# ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం తగదు : బొల్లినేని



అమరావతి (చైతన్యరథం) నవంబరు 03: బీసీనేత అయ్యన్నపాత్రుడు అరెస్టు అన్యాయమని, సీఐడీ అధికారులు అర్ధరాత్రులు తాగొచ్చి గోడలు దూకి, అయ్యన్న సతీమనిని దుర్భాషలాడటం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి తాను అధికారంలోకి రావడానికి బీసీ జపం చేసిన వ్యక్తి నేడు అదే బీసీ నేతల్ని టార్గెట్ చేసుకుని అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డి జేబు సంస్థగా సీఐడీ అధికారులు పనిచేయడం బాధాకరమన్నారు. మూడేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ నేతల హత్యలు జరిగినా పట్టించుకోని అధికారులు... ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే మాత్రం అక్రమ అరెస్టులకు పాల్పడటం బాధాకరమన్నారు. అయ్యన్నను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బీసీ నేతల్ని టార్గెట్ చేసిన జగన్‌రెడ్డి : వేగుళ్ళ

● అయన్న అక్రమ అరెస్టు దారుణం

మండపేట (చైతన్యరథం) నవంబరు 03: మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్‌ను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వ నిరంకుశ, నియంతత్వ విధానాలకు పరాకాష్ట అని, ఆయన కుటుంబ సభ్యుల పట్ల ఇంత దౌర్జన్యంగా వ్యవహరించిన తీరు బాధాకరమని మండపేట టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులను ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులును వేధించడమే వైసిపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా ఈ రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని, అక్రమ కేసులు, అణచివేతలు ఎజెండాగా ఈ ప్రభుత్వం



పనిచేస్తుందన్నారు. తక్షణమే అయ్యన్నను, ఆయన కుమారుడిని విడుదల చేయాలని జోగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# అయ్యన్నపాత్రుడు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన పుత్తా నరసింహారెడ్డి



అమరావతి (చైతన్యరథం) నవంబరు 03: జగన్ ముఖ్యమంత్రిలా కాకుండా రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని, సీఐడీ అధికారుల్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నేతల్ని అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని పుత్తా నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐడీ అధికారులు అర్ధరాత్రి గోడలు దూకి, తలుపులు బద్దలుగొట్టి నర్సీపట్నంలో మాజీ మంత్రి, బీసీ నేత అయిన అయ్యన్న, ఆయన కుమారుడిని అరెస్ట్ చేయడం వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపులో భాగమేనన్నారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అయ్యన్నకుటుంబాన్ని ప్రభుత్వం వేధిస్తోందన్నారు. అయ్యన్న ఇంటి గోడ కూల్చివేత మొదలు ఆయనపై 10కిపైగా కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. చింతకాయల విజయ్‌పై కేసు విషయంలో సీఐడీ విధానాలను కోర్టు తప్పు పట్టినా పోలీసులు మారలేదన్నారు. పోలీసులు దొంగల్లా ఇళ్ల మీద పడి అరెస్టులు చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఉన్నాయా? వైసీపీ ఉత్తరాంధ్ర దోపిడీని ప్రశ్నిస్తున్న బీసీ నేతల గళాన్ని అణచివేసేందుకే కేసులు, అరెస్టులు చేస్తున్నారని అన్నారు. అయ్యన్న, ఆయన కుమారుడు రాజేశ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది : మాజీమంత్రి గొల్లపల్లి



మల్కిపురం (చైతన్యరథం) నవంబరు 03: రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడుని అక్రమంగా అరెస్ట్ చేసినందుకు నిరసనగా మల్కిపురం వెంకటేశ్వరస్వామి గుడి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఉత్తర ఆంధ్రా ప్రాంతం కబ్జాలకు గురి అవుతుందని, సుమారు నలభై వేల కోట్ల విలువ కలిగిన భూమి వైసీపీ నేతలు దోచుకుంటున్నారని, అధికార పార్టీ దోపిడీని ప్రశ్నించారనే దురుద్దేశంతోనే అర్ధ రాత్రి సమయంలో తలుపులు బద్దలగొట్టి మాజీమంత్రి అయ్యన్నపాత్రుడిని అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. అయ్యన్న కుటుంబానికి హాని జరిగే అవకాశం ఉందని, వారికి ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. అయ్యన్నను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యన్న అరెస్టును నిరసిస్తూ చినరాజప్ప ఆధ్వర్యంలో నిరసన



పెద్దాపురం (చైతన్యరథం) నవంబరు 03: మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని సిఐడి పోలీసులు అరెస్ట్ చట్ట విరుద్ధమని మాజీ మంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తీవ్రంగా ఖండించారు. పెద్దాపురం పట్టణంలో రాజప్ప ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా హాజరయ్యారు. అయ్యన్న అరెస్టును ఖండిస్తూ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

● రోడ్డుపై బైఠాయించిన ఆందోళన వ్యక్తం చేసిన వనమాడి కొండబాబు, వరపుల రాజా, జ్యోతుల నవీన్

మునిసిపల్ శాఖకు సంబంధించిన ప్రహరీ గోడకు సిఐడికి అసుల ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి జగన్‌రెడ్డి కక్ష సాధింపేనని, రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సిఐడిని అడ్డం పెట్టుకొని టిడిపి నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న ఐటీడీపీ, టిడిపి నేతలు, కార్యకర్తలపైనే అక్రమ కేసులు పెట్టే పనిలో సిఐడి అధికారులు పనిచేయడం దుర్మార్గం, అక్రమ కేసులో ఉన్న అయ్యన్నపాత్రుడు, విజయ్, రాజేష్‌లకు సిఐడి పోలీసుల నుంచి ప్రాణహాని ఉందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి తొత్తుల వ్యవహరిస్తు అక్రమ కేసులు పెడుతున్న సిఐడి పోలీసుల విధానాలను ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించి ఖండించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలపై జగన్ రెడ్డి సాధిస్తున్న కక్ష సాధింపుకు త్వరలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ సీఐడీ పోలీసులపై ఆర్.శ్రీనివాస రెడ్డి ఆగ్రహం



కడప (చైతన్యరథం) నవంబరు 03: తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్టుపై ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి. దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులే దొంగల్లా అర్ధరాత్రులు టీడీపీ నేతల ఇళ్ళల్లో దూరి అరాచకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి అండగా ఉన్నారనే బీసీ నేతలపై జగన్ రెడ్డి కక్ష్య సాధింపులు చేస్తున్నారని విమర్శించారు. బ్రిటిష్ పాలనలో జైళ్లన్నీ స్వాతంత్ర్య సమరయోధులతో నిండినట్టు నేడు వైసీపీ పాలనలో జైళ్లన్నీ టీడీపీ నేతలు, కార్యకర్తలు, ఐటీడీపీ, పాత్రికేయులతో నిండి పోతున్నాయని ఎద్దేవా చేశారు.

# అయ్యన్న అరెస్టు ప్రజాస్వామ్యం ఖూనీకి నిదర్శనం

● అమదాలవలసలో కూనరవికుమార్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



అమదాలవలస (చైతన్యరథం) నవంబరు 03: అయ్యన్నపాత్రుడుని అరెస్ట్ చేసిన తీరు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీకి నిదర్శనమని టీడీపీ సీనియర్ నేత కూనరవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆమదాలవలసలో టీడీపీ నేతలు నిరసన ర్యాలీ నిర్వహించారు. విశాఖ భూ కబ్జాలు, బాబాయ్ హత్య కేసులో సీబీఐకి షర్మిల వాంగ్మూలం నుంచి దృష్టి మరల్చేందుకే అయ్యన్న కుటుంబ సభ్యుల్ని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆక్షేపించారు. బడుగు, బలహీన వర్గాలను వేధిస్తూ జగన్ రెడ్డి పాలన చేస్తున్నారన్నారు. ఏపీ సీఐడీ వ్యవస్థ వైసీపీ చొక్కాలేసుకుని పనిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. అర్ధరాత్రి దొంగల్లా గోడదూకి అయ్యన్న ఇంటికెళ్లడమేంటని ప్రశ్నించారు. "జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడమేనా అయ్యన్న చేసిన తప్పు?... వైసీపీలో సిగ్గులేని బీసీ మంత్రులు ఈ ఘటనపై నోరు విప్పరేం?... బీసీ ద్రోహి జగన్ రెడ్డిని ఎందుకు వెనకేసుకొస్తున్నారు?" అంటూ కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కూన రవికుమార్, శ్రీకాకులం పార్లమెంటరీ అధ్యక్షులు నూక సూరపునాయుడు, ఆమదాలవలస మండల కమిటీ అధ్యక్షులు వావిలాపల్లి సీతరామరాజు, బూర్జ మండల కమిటీ అధ్యక్షులు, శివ్వాల సూర్యం, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సనపల డిల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ మరియు శ్రీకాకులం కార్యాలయ కార్యదర్శి మెట్ట సుజాత నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నకు ప్రాణహాని ఉంది : బి.వి జయనాగేశ్వరరెడ్డి

● ఎమ్మిగనూరులో ఆందోళన వ్యక్తం చేసిన టీడీపీ నేతలు



ఎమ్మిగనూరు (చైతన్యరథం) నవంబరు 03: మాజీ మంత్రి, టిడిపి సినియర్ నాయకులు చింతకాయల అయ్యన్న పాత్రుడిని పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత, తెలుగు మహిళలతో కలిసి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బి.వి జయనాగేశ్వరరెడ్డి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ నుండి అంబెద్కర్ విగ్రహం వరకు నిరసన తెలియజేస్తూ రాష్ట్రంలో వైసిపి నాయకుల పనితీరును గురించి ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రతిపక్ష టిడిపి నాయకులను టార్గెట్ చేస్తూ పోలీసులను అడ్డం పెట్టుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అక్రమ అరెస్టులు చేయిస్తూ తుగ్లక్ మాదిరి వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనువిప్పు కలగాలని భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అయ్యన్న కుటుంబాన్ని జగన్‌రెడ్డి కావాలనే టార్గెట్ చేస్తున్నారని వెంటనే అయ్యన్నను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# జగన్‌రెడ్డిని ప్రజలే తరిమికొట్టే రోజులు వచ్చాయి

● అయ్యన్న అరెస్టును ఖండించిన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం) నవంబరు 03: మాజీ మంత్రి, బీసీ నేత అయ్యన్నపాత్రుడు, రాజేష్‌లను అర్ధరాత్రి సిఐడి అరెస్టు చేయడాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రంగా ఖండించారు. బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై జగన్మోహన్ రెడ్డి కక్ష కట్టారని, ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్న అయ్యన్న కుటుంబంపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఉద్ఘాటించారు. ఏపీలో అసలు ప్రజాస్వామ్యం అనేది లేదని, ఎంతోమంది నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని, జగన్మోహన్ రెడ్డిని ప్రజలే తరిమికొట్టే రోజులు వచ్చాయని తెలిపారు. ప్రజల్లో పూర్తిగా వ్యతిరేకత తెచ్చుకున్న వైసీపీ మనుగడ సాగించుట కష్టం



అని తెలుసుకున్న అధికార వైసీపీ, ప్రతిపక్షాలను ప్రతిపక్షంలో ఉండే బడుగు, బలహీన వర్గాల నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి వారిని అనేక ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్యగా భావిస్తూ, ఇదే విధంగా పాలన సాగిస్తే రాబోవు రోజుల్లో కోరి కష్టాలు తెచ్చుకుంటారని హెచ్చరించారు.

## కోర్టు చెప్పినా పోలీసుల్లో మార్పు రాకపోవడం బాధాకరం

● రాక్షసానందం పొందుతున్న జగన్‌రెడ్డి అండ్ కో




మచిలీపట్నం (చైతన్యరథం) నంబరు 03: టీడీపీ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు అరెస్టును కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మచిలీపట్టణం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు మరియు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య ) తీవ్రంగా ఖండించారు. జగన్ ముఖ్యమంత్రిలా కాకుండా ఒక నియంత పాలకుడుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన తెలుగుదేశం పార్టీ నాయకులమీద, కార్యకర్తలమీద అక్రమ అరెస్టులు, అన్యాయపు కేసులు పెడుతూ రాక్షసానందం పొందుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐడీ అధికారులు అయ్యన్న పాత్రుడి నివాసం వద్ద గోడలు దూకి, తలుపులు బద్దలుగొట్టి అక్రమ అరెస్టు చేయడం బాధాకరమన్నారు. చింతకాయల విజయ్‌పై కేసు విషయంలో సీఐడీ విధానాలను కోర్టు తప్పు పట్టినా పోలీసులు మారలేదన్నారు. అసలు ఈ రాష్ట్రంలో పోలీస్‌లు ఉద్యోగాలు చేస్తున్నారా లేక, ముఖ్యమంత్రికి ఊడిగం చేస్తున్నారో వాళ్ళ మనసాక్షికే తెలియాలన్నారు. వైసీపీ నాయకులు అందరు కలసి ఉత్తరాంధ్రని దోపిడీ చేస్తుంటే వాళ్ళ అక్రమాలను అన్యాయాలను ప్రశ్నిస్తున్నారని బీసీ నేతల గళాన్ని అణచివేసేందుకే కేసులు, అరెస్టులు చేస్తున్నారు. సమాజంలో ప్రజా సేవకే అంకితమయిన అయ్యన్న పాత్రుడుని నాన్ బెయిల్ కేసు పెట్టడం జగన్ రెడ్డి కుట్ర పూరితమైన చర్యకు నిదర్శనమన్నారు.

## అయ్యన్న కుటుంబాన్ని జగన్‌రెడ్డి టార్గెట్ చేశాడు

● గోపాలపురంలో మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నిరసన



గోపాలపురం (చైతన్యరథం) నవంబరు 03: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ బిసి నాయకులు, మాజీ మంత్రి, చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆయన తనయుడు రాజేష్ అక్రమ అరెస్టును ఖండిస్తూ దేవరపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన అనంతరం పాదయాత్రగా వెళ్ళి రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేత్కర్ విగ్రహనికి వినతి పత్రం అందచేశారు. అయ్యన్నపై అక్రమ కేసులు పెట్టారని వెంటనే ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ 4 మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల నిరసన



పలమనేరు (చైతన్యరథం) నవంబరు 03: మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పలమనేర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా పద్మశ్రీ సర్కిల్‌కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు అమరనాథ రెడ్డి విలేకరుల సమావేశంలో అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖండించారు. జగన్‌రెడ్డి ఆదేశాల మేరకు నడుచుకునే సీఐడీ అధికారులకు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామన్నారు. సీఐడీ అధికారులకు గోడ దూకాల్సిన అవరం ఏమొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐడీని ఆయుధంగా వాడుకుంటున్న జగన్‌రెడ్డి

● అయ్యన్న అక్రమ అరెస్టును ఖండించిన దేవినేని ఉమా



మైలవరం (చైతన్యరథం) నవంబరు 03: జగన్ రెడ్డీ.. తాడేపల్లి కొంప చుట్టూ ముళ్ల తీగలు పెట్టుకొని పరిపాలన చూస్తూ సీఐడీని ఆయుధంగా వాడుకుంటూ ప్రశ్నించిన వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యన్న అరెస్టును ఖండిస్తూ విజయవాడ రూరల్ గొల్లపూడి గ్రామంలో టీడీపీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అయ్యన్న అరెస్ట్ బీసీల ఆత్మగౌరవం మీద జరిగిన దాడిని, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంపై ఎ1, ఎ2, ఎ3గా కేసులు పడతారా? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి గోడలు దూకడం, తలుపులు పగలగొట్టడం ఏంటి? దౌర్జన్యంగా అయ్యన్నపాత్రుడు, కుమారుడు రాజేష్‌లను లాక్కెళ్తారా..? ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని కుటుంబ సభ్యులు భయపడుతున్నారు. అయ్యన్న సతీమణి పట్ల సీఐడీ అధికారుల దురుసు ప్రవర్తన దుర్మార్గమని, మహిళల కన్నీరు జగన్ సర్కార్ పతనానికి నాంది పలకడం ఖాయమన్నారు. గొడ్డలిపోటు కేసులో చెల్లి వాగ్మూలం వ్యవహారం నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే అర్ధరాత్రి అయ్యన్నను అరెస్ట్ చేశారని అన్నారు. కడప ఎంపీ సీటు వివాదంలో బాబాయ్ వైఎస్ వివేకాను చంపించారని, షర్మిల వాంగ్మూలంతో జగన్ నైజం బయటపడిందన్నారు. జగన్ రెడ్డి తాడేపల్లి కొంపలో ఆనందపడాలని... ఇంత మంది పోలీసులను తీసుకొచ్చారని, మీ తప్పుడు కేసులకు, అరెస్టులకు భయపడే ప్రశక్తే లేదన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే అయ్యన్న అక్రమ అరెస్టు : గుమ్మడి సంధ్యారాణీ

● సాలురులో నిరసన వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు



సాలూరు (చైతన్యరథం) నవంబరు 03: పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయన్నపాత్రుడు, ఆయన తనయుడు రాజేష్‌ల అక్రమ అరెస్టును టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఖండించారు. అరెస్ట్‌కు నిరసనగా సాలూరులో శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో బీసీలను వేధింపులకు గురి చేస్తున్నారని, ఉత్తరాంధ్రపై విజయసాయిరెడ్డి పెత్తనాన్ని, దోపిడీని ప్రశ్నిస్తున్నందుకే అయ్యన్నను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. ప్రహరీ గోడ విషయంలోనే అయ్యన్నను అక్రమ అరెస్టు చేస్తే, లక్ష కోట్లు దోచుకున్న జగన్‌ను ఏం చేయాలని ప్రశ్నించారు. ఏపీలో అరాచక పాలన సాగుతోందని, అర్ధరాత్రి విపక్ష నేతల అక్రమ అరెస్ట్ సంస్కృతి దేశంలో ఎక్కడా లేదన్నారు. జగన్ రెడ్డి పాలనను ఏపీ ప్రజలు అసహ్యించుకుంటున్నారు. పోలీసులు అర్ధరాత్రి గోడ దూకి అరెస్ట్ చేయడానికి అయ్యన్న ఏమైనా టెర్రరిస్టా? అయ్యన్న అరెస్ట్ రాజకీయ కక్షతో జరిగిందన్నారు. ప్రశ్నించే గొంతులను జగన్ సర్కార్ నొక్కాలని చూస్తోందని, బలహీన వర్గాలపై జగన్ దాడి చేయటం అలవాటుగా మారిందన్నారు. వివేకా హత్య కేసు నుంచి ప్రజలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, వైఎస్ వివేకా కూతురు సునీత ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలని, చెల్లి షర్మిల ఇచ్చిన సాక్ష్యం, జగన్‌కు మింగుడు పడటం లేదన్నారు. సొంత చెల్లి షర్మిల ఢిల్లీలో సిబిఐ అధికారులకు వాంగ్మూలం ఇవ్వడం జగన్ ఓర్వలేక పోతున్నాడుని అన్నారు. అయ్యన్నకి ఎటువంటి హాని తలపెట్టినా, ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. అయ్యన్నపాత్రుడుని విడిచి పెట్టేవరకు మా పోరాటాం కొనసాగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి బటన్ సీఎంగా మారిపోయాడు : పరిటాల సునీత



రాప్తాదు (చైతన్యరథం) నవంబరు 03: సీఎం జగన్‌పై మాజీ మంత్రి పరిటాల సునీత మండిపడ్డారు. రైతు కోసం తెలుగుదేశం పాదయాత్రలో ఆమె జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి బటన్ సీఎంగా మారిపోయాడని వ్యాఖ్యానించారు. బటన్ నొక్కినా రైతులకు డబ్బులు పడటం లేదని, కరెంట్ బిల్లులు ప్రభుత్వం కట్టక పోవడంతో కాలువలకు నీళ్లు ఇవ్వడం లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్, డీజిల్ రేట్లు పెంచారని, అమరావతి రైతుల పాదయాత్రకు అనుమతి ఇవ్వకుండా అడ్డుపడ్డారు. అనుమతి ఇచ్చినా.. ఇవ్వక పోయినా రైతుల తరుపున పాదయాత్ర చేస్తామని తెలిపారు. చంద్రబాబు వస్తేనే రైతులకు మేలు జరుగుతుంది. పాలన పూర్తిగా గాడితప్పింది. రైతుల తరుపున వినతిపత్రం ఇవ్వడానికి వస్తే తహసీల్దార్ కార్యాలయంలో ఉండరు. టీడీపీకి చెందిన రైతుల భూములను ఆన్లైన్‌లో మార్పు చేసి వైసీపీకి చెందిన వారి పేర్లను ఎక్కిస్తున్నారు. అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన

- పామర్రులో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

పామర్రు (చైతన్యరథం) నవంబరు 03: పామర్రు నియోజకవర్గం పెదపారుపుడి మండలం యలమర్రు గ్రామంలో నియోజవకర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయంలో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలు ఈ ప్రభుత్వం వలన ఎలా నష్టపోతున్నారో వివరించారు. రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి సర్వనాశనం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని వర్ల కుమార్ రాజా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చలసాని రమేష్, మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజ విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ కొల్లూరి అనూష,



వాక స్వామి, సమంగి లక్ష్మీనారాయణ, బొప్పన రంగబాబు, సత్యవతి, పరసా సాయి కృష్ణ, గారపాటి బాబురావు, చెరుకూరి రమేష్, చెరుకూరి విజయ్ కుమార్, చిలక ఆంజనేయులు,అన్నే పూర్ణ, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుష్ట పాలనతో పెట్రేగిపోతున్న జగన్‌రెడ్డి అండ్ కో

- అయ్యన్న అరెస్టుపై గుంటూరులో టీడీపీ నేతల ఆందోళన



గుంటూరు (చైతన్యరథం) నవంబరు 03: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో మాజీ మంత్రి, టీడీపి సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి కుమారుడు రాజేష్ అక్రమ అరెస్ట్‌ని నిరసిస్తూ నగరంలోని లాడ్జి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తల నడుమ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత ఈ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించి పలువురు టీడీపీ నాయకుల్ని అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ జగన్ రెడ్డి ఆదేశలతోనే అయ్యన్నపాత్రుడితో పాటు ఆయన కుమారుడిని సిఐడి అధికారులు అర్ధరాత్రి దొంగలు వలె గోడలు దూకి వెళ్లి మరీ అరెస్ట్ చేయటం హేయమైన చర్య అని, దుస్తులు మార్చుకోవడానికి, చెప్పులు వేసుకోవడానికి అంగీకరించనంత కిరాతకంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని, శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు గోడలు దూకడం ఏమిటని, టీడీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం, హింసించడానికి పరిమితమయ్యారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో దుష్ట పాలనతో పెట్రేగిపోయి టీడీపీ నాయకులను క్రూరంగా హింసిస్తున్నారని, పోలీసులు అధికార పార్టీకి మొచేతి నీళ్లు తాగుతూ, వారి తొత్తులుగా మారి చెప్పినట్టు నడుచుకోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో డేగల ప్రభాకర్, మద్దిరాల మ్యాని, మానుకొండ శివప్రసాద్, కనవర్తి శ్రీనివాసరావు,ఎలుక వీరాంజనేయులు, మదమంచి శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీరాంప్రసాద్, ముత్తినేని రాజేష్, ఈరంటి వరప్రసాద్, దాసరి జ్యోతి, తల్లమ్ శేఖర్, యాకోబు, కసుకుర్తి హనుమంతరావు, నేపాక పద్మ,పేరం అనిత, గంటా మౌళిక,వజ్జా రామకృష్ణ, రావిపాటి సాయి, మన్నవ వంశీ , ధర్మతేజ, ఉప్పుటూరి పేరయ్య, ఉప్పుదల సాంబశివరావు, గాలం వెంకటేశ్వర్లు, దాసరి రమణ, రాళ్లబండి రామరాజు , గుడపాటి రమేష్, షేక్ నాగూర్, మీనాక్షి, లంకా మాధవి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యల షరిష్కారానికి కృషి చేయాలి

- అంచ సునీతకు యువనేత సూచన



ఉండవల్లి (చైతన్యరథం) నవంబరు 03: రాష్ట్రంలోని డ్వాక్రా, అంగన్వాడీ సమస్యలను టీడీపీ డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ పార్లమెంట్ కమిటీలను, డ్వాక్రా కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్వాక్రా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని విన్నవించారు. సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వంపై పోరాటానికి అవసరమైన సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇటీవల అంగన్వాడి సూపర్వైజర్ల నియామకాల్లో జరిగిన అక్రమాలపై చేసిన పోరాటంపై ప్రశంసించినట్లు ఆచంట సునీత తెలిపారు. అంగన్వాడి-డ్వాక్రా అధ్యక్షురాలిగా నియమించి, ప్రోత్సహించినందుకు తెలుగుదేశం పార్టీకి, నారా చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటానని, 2024లో ముఖ్యమంత్రిగా చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## అయ్యన్న అరెస్ట్‌పై తాడేపల్లిగూడెంలో నిరసన

తాడేపల్లిగూడెం (చైతన్యరథం) నవంబరు 03: తెలుగుదేశం సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు అక్రమ ఆరెస్ట్ ను ఖండిస్తూ తాడేపల్లిగూడెం లో నల్లబ్యాడ్జీలు దరించి నిరసన తెలియచేసిన తెలుగుదేశం నేతలు ఈ సందర్భముగ ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ తెలుగుదేశం నేతల పై తప్పుడు కేసులు పెట్టి అక్రమ ఆరెస్ట్ చేస్తున్నారని నినాదాలు చేసి అనంతరం ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ విలేకర్ల సమావేశం నిర్వహించి మట్లాలాడారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి, తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు మండలాల తెలుగుదేశం అధ్యక్షులు పట్నాల రామపండు, పరిమి రవి, కిలపర్తి వెంకట్రావు , తెలుగుదేశం నేతలు దాసరి అప్పన్న, షేక్ బాజీ , పాశం రమణ, పాల్గొన్నారు.



# అయ్యన్న అక్రమ అరెస్టుపై పెల్లుబికిన ఆందోళనలు


చంద్రగిరిలో


నెల్లూరులో


తాడేపల్లిలో


చిత్తూరులో


ఒంగోలులో


తాడికొండలో


ఎచ్చెర్లలో


రాజమండ్రిలో


తాడిపత్రిలో


గుడూరులో


రాయదుర్గంలో


ఉరవకొండలో


గురజాలలో


సత్తెనపల్లెలో


కనిగిరి వెనిగండ్లలో


కామవరపుకోటలో


సింగనమలలో


నరసరావుపేటలో

# నిరసనలతో హోరెత్తిన ఊరువాడ


అనకాపల్లిలో బుద్దా నాగజగదీశ్వరరావు


ఏలూరులో గన్ని ఆధ్వర్యంలో


గుడివాడ పట్టణంలో


అరకులో మోకాళ్లపై శ్రేణుల నిరసన


గజపతి నగరంలో శ్రేణుల మండిపాటు


గుమ్మలక్ష్మీపురంలో


అనంతపురంలో అంబేద్కర్‌కు వినతి


గణపవరంలో ఆందోళన


గణపవరంలో ఆందోళన


చింతలపూడిలో ఆందోళన


జీడీ నెల్లూరులో రోడ్డుపై బైఠాయింపు


గుంతకల్లులో


చీపురుపల్లిలో రోడ్డుపై బైఠాయింపు


గిద్దలూరు ముత్తుమల ఆధ్వర్యంలో


ఖ


చోడవరంలో శ్రేణుల నిరసన


గుంటూరు తూర్పు నియోజకవర్గంలో


గురుబల్లి మండలంలో

# ప్రభుత్వ నిరంకుశత్వంపై టీడీపీ పోరు


జగ్గయ్యపేటలో నేతల నిరసన


కళ్యాణదుర్గంలో శ్రేణుల నిరసన ర్యాలీ


కోవూరులో అంబేద్కర్‌కు వినతి


మాచర్లలో శ్రేణుల ఆందోళన


మాదినేని ఉమామహేశ్వరనాయుడు నిరసన


కొవ్వూరులో శ్రేణుల ఆందోళన


జియ్యమ్మవలసలో


కందుకూరులో మానవహారం


కుప్పం పట్టణంలో


కడప నగర నేతల నిరసన


కనిగిరిలో శ్రేణుల ఆందోళన


కుప్పంలో గౌరివాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో


కాకినాడ నగరంలో


కావలిలో నల్ల జెండాలతో నిరసన


లక్కవరపుకోటలో నేతల హౌస్ అరెస్ట్


కళ్యాణదుర్గంలో హనుమంతరావు ఆధ్వర్యంలో


అయ్యన్న కుటుంబ సభ్యులతో కిడారి


మదనపల్లిలో రోడ్డుపై బైఠాయింపు

# అక్రమ అరెస్టులపై భగ్గుమన్న శ్రేణులు


మంత్రాలయంలో శ్రేణుల నిరసన


నెల్లిమర్లలో


పత్తికొండలో


మార్కాపురంలో


పలాసలో


పెదకూరపాడులో


మామిడివరంలో


పామర్రులో


పెనుకొండలో


ప్రణవ్ గోపాల్, పల్లా శ్రీనివాస్ అరెస్టు


పార్వతీపురంలో


పొన్నూరు పట్టణంలో


నర్సీపట్నంలో


పర్చూరులో


గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో


నరసన్నపేటలో


పాతపట్నంలో


పూతలపట్టులో సప్తగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో

# జగన్‌రెడ్డి అరాచకంపై వెలువెత్తిన నిరసన


రైల్వే కోడూరులో శ్రేణుల నిరసన


కొట్టి బాలజీని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు


ఉదయగిరిలో బస్‌స్టాండ్ ముట్టడి


రాజాంలో అంబేద్కర్‌కు వినతి


టెక్కలిలో అంబేద్కర్‌కు వినతిపత్రం


ఉంగుటూరులో


రావులపాలెంలో


తెనాలిలో శ్రేణుల ఆందోళన


అశోక్‌గజపతిరాజు ఆధ్వర్యంలో


శింగనమలలో


తంబళ్లపల్లిలో


వినుకొండ పట్టణంలో


శ్రీకాకుళంలో గుండా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో


తిరుపతిలో


యలమంచిలిలో


తాడేపల్లిగూడెంలో శ్రేణుల హౌస్ అరెస్టు


తునిలో


యర్రగొండపాలెంలో


తాజా
ఏలూరు కోర్టులో అయ్యన్నను
హాజరుపరుస్తామన్న సీఐడీ
పోలీసులు
5 సార్లు మంత్రి,
6 సార్లు ఎమ్మెల్యే,
1 సారి ఎంపీ..
బలమైన బీసీ నాయకత్వం,
అణిచివేయటమే జగన్ రెడ్డి లక్ష్యం.
బీసీలు ప్రశ్నిస్తే
తట్టుకోలేవా
జగన్ రెడ్డి?